ప్రజాశక్తి

Vol. 4, no. 26

(Jun. 28, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 4, no. 26

(Jun. 28, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0-2-0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 4 సంచిక 26 | : సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ ★ పుచ్చలపల్లి సుందరయ్య తమ్మిన వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు | బుధవారం 28-6-4



శత్రువుల ఆయుధపట్టులను గుండపిండి చేస్తున్న అమెరికా విమానము

(U. S. O. W. I)

స్టర్లింగు సెక్యూరిటీలు

★

బ్రిటిష్ సామ్రాజ్యాధీనంగానున్న దేశం, ముఖ్యంగా తనకు వలసదేశంగాఉన్న భారతదేశం, ఇంగ్లాండుకు పెట్టుబడి దేశంగా ఉండడం ఇంగ్లాండులోని సామ్రాజ్యవాద ఆర్థిక వేత్తలకు - పత్రికలకు - తలనొప్పి కలిగించింది. ప్రసిద్ధ ఆర్థికవేత్తగా పరిగణింపబడే లార్డు కీన్సు ప్రభువులసభలో మాట్లాడుతూ, యుద్ధ మధ్యంలో భారతదేశం పెట్టుబడిదేశంగా ఉండడం తనకు విస్మయాన్ని కలిగించిందనీ, ఇండియాకు ఈ స్టర్లింగు మిగుల్ల సరియైన పద్ధతిని మిగిలినవికావనీ, యుద్ధభారాన్ని ఇండియా - ఇంగ్లాండులు సమానంగా వహించవలెననీ, ఈ సంగతి వెంటనే ఆలోచించవలెననీ సూచించాడు.

ఈప్రపంచయుద్ధం వచ్చిన ప్రారంభంలోనే యుద్ధభారాన్ని భరించడంలో ఇండియా ఇంగ్లాండుల దామాషాను గురించి 1939 సెప్టెంబరులో ఇంగ్లాండు - ఇండియాలమధ్య ఒడంబడిక జరిగింది. దాని ప్రకారం - 1. శాంతి సమయాలల్లో ఇండియా యెంత ఖర్చుపెడుతున్నదో అంత ప్రతి సంవత్సరం వ్యయం చేయడం; 2. ధరల పెరుగుదల ననుసరించి ఆ పై మొత్తాలకు కలపడం. 3. భారతదేశం తన ప్రయోజనాలకొరకై చేయవలసిన పనులకై ఇండియా భరించవలసిన ఖర్చులు; 4. ఇతరదేశాల్లో పోరాడుతూన్న భారత సైనికుల ఖర్చులకు గాను ఒక కోటి రూపాయలు ఒకేసారి యివ్వడం. ఈ పై మొత్తాలు అన్నీ శాంతిసమయాలలో సగటున ఇండియా రక్షణ ఖర్చులకయ్యే మొత్తాలకు మించితే, బ్రిటను చెల్లించుకుంటుంది.

ఇండియా భరిస్తున్న ఖర్చులు

శాంతిసమయాలల్లో ఇండియా రక్షణకు సాలుకుసుమారు రు. 50 కోట్లు ఖర్చు అవుతుంది భారతదేశం ఈ యుద్ధంవచ్చినతర్వాత దేశరక్షణకొరకు చేసిన ఖర్చులు—

1939-40	రు.	45.54 లక్షలు
1940-41		76.61 లక్షలు
1941-42		103.63 లక్షలు
1942-43		228.39 లక్షలు
1943-44		300.94 లక్షలు (బడ్జటు అంచనా)
1944-45		301.21 లక్షలు

ముఖ్యంగా ఈ నాలుగు సంవత్సరాలలో 126.30 లక్షలపౌనులు ఖర్చుచేసినట్లు; అందులో బ్రిటను 52. 30 లక్షలు భరించిందని బడ్జటులో ఉదహరింపబడింది. అంతేకాదు 1944 జూన్ 8న కామన్సులో మాట్లాడుతూ ఇండియా కార్యదర్శి అమెరీ, ఇంగ్లాండు ఇండియాలమధ్య 1940 ఫిబ్రవరిలో జరిగిన అంగీకారం ప్రకారం భారతదేశం యుద్ధానికి పూర్వం [illegible] ఖర్చులన్నీ [illegible] భరించుతున్నదని. వారికి అధికధరల ఆలి వెన్ను ఇస్తూన్నదనీచెప్పాడు. భారతదేశరక్షణలో స్థానికసన్నాహాల, (ఇండియాలో సైన్యాన్ని చేర్చుకోవడాని కయే ఖర్చులు. ఇండియాలోనున్న బ్రిటిషుసైన్యాలకు జీతబత్తాలు. విమానాశ్రయాల నిర్మాణవ్యయం, రాయల్ ఇండియన్ నౌకాదళం, ఇతర మిలిటరీకట్టడములకు అయ్యేఖర్చులు) భరిస్తూన్నదన్నాడు. 1944 మార్చి 31 వరకు ఇండియా 6000 లక్షల పౌనులు అంటే రు. 780 కోట్లు దేశరక్షణక్రింద చెల్లించిందనికూడా చెప్పాడు.

భారతదేశంయుద్ధభారాన్ని మోయడంలేదని ఎవరనగలరు? అధికధరలకు గురిఅయింది. ఒక్క బెంగాలురాష్ట్రంలో 50 లక్షలమందిని ఆకలిమంటలకు బలియిచ్చింది. ఇంకా రెండు కోట్లమంది అంటువ్యాధులతో చావు కెదురు చూస్తున్నారు. యుద్ధభారం ప్రజానీకాన్ని బాధిస్తున్నా, కలవారింకా ధనవంతు లగుచున్నారు. లేనివారింకా లేమి నే అనుభవిస్తున్నారు. భారత ప్రజానీకం పేదరికంలోమాడి పోతూన్నది. జపానుదండయాత్రనుకూడాచవి చూచింది; చూస్తున్నది. 20లక్షలప్రజానీకాన్ని యుద్ధరంగానికిపంపింది. యుద్ధంలోదిగివిత్యం పోరాడుతూన్న సంపన్న దేశాలతోపోల్చుకొని చూచుకుంటే, భారతదేశం పూర్తిగా, ప్రత్యక్షంగా యుద్ధంలో నిమగ్నం కాకముందే ఆయాదేశాలతో సరిసమానంగా యుద్ధభారం వహిస్తున్నది. 1943 అగస్టువాటికి అమెరికా సంయుక్తరాష్ట్రాలు తమ జాతీయఆదాయంలో నూటికి 14 వంతులు, ఆస్ట్రేలియా 13 వంతులు, ఇండియా 12 వంతులచొప్పున యుద్ధ వ్యయం భరించినవని హిందూపత్రిక చెప్పుచున్నది.

ఒకేఆశయంకోసం పోరాడేదేశానికిఇచ్చిన దానిని ఋణంగా పరిగణించవద్దని బ్రిటన్ కోశాధిపతి కింగ్స్లీవుడ్ అన్నాడు. యుద్ధభారం యేదేశం యెంతభరించవలెనో తేల్చుకొని దానిప్రకారం అమలు జరిపినప్పటికీ, ఇండియాకు లభించిన ఈస్టర్లింగు సెక్యూరిటీలను గురించి అమెరికా పెట్టుబడిదారులొక విధంగాను, ఇంగ్లండు పెట్టుబడిదారులొక విధంగాను, ఇండియా పెట్టుబడిదారులొక విధంగాను యోచనలు చేస్తున్నారు. ఇండియా పెట్టుబడిదారులు భారతదేశ పరిశ్రమల అభివృద్ధికై దీనిని యుద్ధానంతర కార్యక్రమంలో భారీసామానులు తెచ్చుకోవడాని కుపయోగపరచుకోవలెనని చూస్తున్నారు. ఇదివరకే [illegible] అనుకున్నాం.

ఈ స్టర్లింగు నిల్వలన్నీ రద్దుచేయవలెనని బ్రిటిష్ పెట్టుబడిదారులలో ఒక ముఠా కోరు[illegible] స్టర్లింగు [illegible] [illegible] భారత ఆర్థికవేత్తలను సంతృప్తిపరచి, శాశ్వతంగా యేలుదామని మరియొక ముఠా. ఇంగ్లాండులో బయలుదేరినది. ఈఆర్థిక తికమకలతో ప్రసక్తిలేకుండా ప్రపంచస్వాతంత్ర్య సాధనకై ఇండియాకు జాతీయప్రభుత్వం వెంటనే ప్రసాదించవలెనను ప్రజలు ఒక వైపు ఉన్నారు. ఇంగ్లాండుకన్న అమెరికాతో సంబంధం ఏర్పచ్చుకోవడంలాభ సాటిబేరమని తలంచి ఇండియా ఆర్థిక వేత్తలు, ఇంగ్లాండు కెటూ ప్యాను యిచ్చారు; పెట్టుతున్నాం కదా - అట్లా అమెరికాదాకా పోనీయరామా, అని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఇదేవిధంగా ఇండియా - ఇంగ్లండు ఆర్థిక వేత్తలు పరస్పరంగా కలుసుకుంటే - కొన్ని ఆర్థిక సదుపాయాలు భారత ఆర్థిక వేత్తలకు చూపడంతో ప్రధాన రాజకీయ సమస్యను మూలబెట్టవచ్చునని లార్డు వేవెల్ భావిస్తున్నాడు. ఇతడు 'ఇంజనీరింగు బ్రెయిన్సు' ముఠాకు చెందినవాడవచ్చును. అందుకే టాటాబిర్లా ప్లాను గ్రంధకర్తలలో ఒకరైన సర్ ఆర్దేశ్వర్ దలాల్‌ను వైస్రాయి తన కార్యనిర్వాహకవర్గంలోకి తీసుకున్నాడు.

వావిలాల గోపాలకృష్ణయ్య

భారతదేశ భవిష్యత్తు: అమెరికా బ్రిటనుల వైఖరి

ఈస్టర్లింగు నిల్వల ఆదాయాన్ని ఆధారంగా వేసికొన్న ప్లాను అమలు జరుపుటకు భవిష్యత్తులో భారతదేశానికి కావలసిన భారీ సామానులను సప్లయచేసే విషయమై ఇంగ్లాండు ధనవంతులతో మాట్లాడడానికి ఇండియాలోని ఆర్థికవేత్తలు ఇంగ్లండు వెళ్ళడం బాగుంటుందనే సూచన రావడమే ఆదమగా ప్రభుత్వం అనుమతించింది. త్వరలో వెళ్ళమని కోరుతూన్నదికూడా. [illegible] భారత భవిష్యద్అభివృద్ధి పూర్తిగా పారిశ్రామికమేనని గ్రహించి అమెరికా పెట్టుబడిదారులు భారత ఆర్థిక [illegible] కావలసిన [illegible] తామే [illegible] [illegible] ఆర్థిక వేత్తలు కోరుతున్నారు. ఇంగ్లాండుతో బాటు అమెరికాకూడా వెళ్ళిరావలెనని భారత ఆర్థికవేత్తలు ఆశపడుతున్నారు. అమెరికాకు ఇండియాకు పారిశ్రామిక సంబంధం ఏర్పడితే తమపని ఆటకట్టు అవుతుందనీ, అవలు విగదీస్తే మొదటికే మోసం అవుతుందనీ దూరదృష్టి కలిగిన కీన్సుమాదిరి కొందరు ఇంగ్లాండు ఆర్థిక వేత్తలు, ఇండియా యుద్ధానంతర నిర్మాణానికి కావలసిన భారీ పరిశ్రమల సామానులుకూడా ఇవ్వడానికి అంగీకరించడం అవసరమని, లేకపోతేఅదును జారవిడిచిన వారమవుతామని 'ఇంజనీరింగు బ్రెయిన్సు' ద్వారా తెలియజేస్తున్నారు. కీన్సు బోటివారు స్టర్లింగు నిల్వలు మొగిరిపోవలెనంటున్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవహారాలు

జూలై 15వ తేదీన సంయుక్తరాజ్యాల (United Nations) ద్రవ్యమహాసభ అమెరికాలో జరుగనున్నది. యుద్ధానంతరం, అవసరమైతే నేటినుండీ, ప్రపంచద్రవ్య విధానం నిర్ణయించడానికి ఈ సమావేశం ఉద్దేశించబడింది. ప్రపంచ ఆర్థికవిధానం పౌష్టవంగా నిర్వహించడానికిఇంగ్లండు సామ్రాజ్యవాదులు కీన్సువిధానాన్ని, అమెరికను పెట్టుబడిదారులు వైటువిధానాన్ని ప్రభుత్వాల తరఫునఅధికారరీత్యా ప్రకటించపోయినా, ఆలోచనలలోకి తీసుకొనివచ్చారు. వీటిలోప్రపంచఆర్థికవ్యవహారాలు, ద్రవ్యమూత్రాలు యెట్లాఉండాలెనని వివరించారు. కలదేశం, లేనిదేశాల విషయంలో సారాంశం యిది. కీన్సు ప్లాను ప్రకారం ఈనాడు యే దేశం తన ఆర్థిక బాధ్యతలను సరిదిద్దుకోలేదో ఆదేశానికి తన ఇబ్బందులను తీర్చుకోవడానికి అవకాశాలుయిచ్చారు; పారిశ్రామికంగా అభివృద్ధిపొందియున్నదేశమైతేనే ఈఅవకాశాలను పురస్కరించుకొని [illegible] వ్యాపారాన్ని అంతర్జాతీయంగా విస్తరింపవలెను [illegible] తమ దేశఆర్థికవ్యవస్థను [illegible] పారిశ్రామికంగా వెనుకబడియుంది. ఈనాడు [illegible] యుద్ధభారాన్ని [illegible] [illegible]

(ఇంకావుంది)

బుధవారం ప్రజాశక్తి 28-6-44

జపాను దాడి—గాంధీజీ

గాంధీజీకి జపాన్ దురాక్రమణను ఎదిరించడం యిష్టంలేదనీ, అందుచేతనే కాంగ్రెసు నాయకులను అరెస్టు చేశామనీ ఇండియామంత్రి అమెరీ దుష్ప్రచారం చేశాడు. కాని యీ వారంలో ప్రకటించబడిన ఉత్తరప్రత్యుత్తరాలు చూడండి. గాంధీజీ ప్రభుత్వానికి వ్రాసిన లేఖలలో జపాన్ దురాక్రమణను ఎదిరించడం భారత దేశభక్తుల కర్తవ్యమని స్పష్టంగా తెలియజేశాడనేది తేటతెల్లమవుతుంది. అమెరీ ముఠా కాంగ్రెసుపై వేసిన నీలాపనిందలు శుద్ధ కల్పితాలని ఈ లేఖలు రుజువు చేస్తాయి.

అంతేగాక నాయకులందరు జైళ్ళలో వుండగా కొందరు కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకువాళ్ళు కాంగ్రెసు పేరుతో చేసిన అవకతవక ప్రచారం ఎలా కాంగ్రెసు సిద్ధాంతాలకే విరుద్ధమైనదో రుజువయింది. ఆంధ్రదేశంలో 'రణభేరీ' అనే రహస్యపత్రిక నడుపుతూ జపాను అనుకూలప్రచారం చేసిన ప్రబుద్ధులు ఎలా కాంగ్రెసుకు - గాంధీజీకి విరుద్ధంగా ప్రవర్తించారో బోధపడుతుంది.

ఉదాహరణకు ఒరిస్సా రాష్ట్రంలో సంచారంచేసిన మీరాబెన్ జపానుదాడి ప్రమాదాన్ని గురించి గాంధీజీకి వ్రాసిన లేఖచూడండి. ఈ లేఖకు యిచ్చిన సమాధానంలో గాంధీజీ జపాన్‌శత్రువును ఎదిరించడానికి చక్కని సూచనలిచ్చాడు.

"ఒకటి స్పష్టం – భారతీయులు ఎప్పుడూ జపానువాళ్ళకి లొంగకూడదు. లొంగడం పిరికితనం. స్వాతంత్ర్యం కాంక్షించే ప్రజలు ఎన్నడూ చేయకూడనిది. ఒక గుండంలో నుంచి బయటపడి మరో భీకరమైన అగ్నిగుండంలో దూకకూడదు.

"అందుచే జపానువాళ్ళను ఎదిరించడమే భారతీయులు ఎల్లప్పుడూ కర్తవ్యంగా ఎంచాలి. అలాంటపుడు జపానువాళ్ళిచ్చే బ్రిటీషు కర్రెన్సీగాని, జపాను నాణాలుగాని పుచ్చుకోడమనే సమస్యేరాదు. జపాను వారిచ్చేది ఏదీ పుచ్చుకోగూడదు." అని గాంధీజీ స్పష్టపరచాడు.

జపానువాళ్ళు బ్రిడ్జీలు వగైరా నిర్మించడానికి పూనుకుంటే భారతీయులేమి చేయాలని మీరాబెన్ రెండో ప్రశ్న అడిగింది. ఇలాంటి విషయాల్లో కూడ భారతీయులు జపాను వాళ్ళతో సహకారం చేయకూడదని ఖచ్చితంగా తెలియజేశాడు.

బర్మాలోను, సింగపూరులోనూ ఖయిదీలుగా పట్టుబడిన భారతీయులు జపాను వాళ్ళ తరపున వస్తే ఏమి చేయాలని మీరాబెన్ మూడో ప్రశ్న అడిగింది. అలాంటి వారిని తిరగదీయమని గాంధీజీ సలహా యిచ్చాడు. అందుకు అనుకూలించే వారిని సోదరులవలె ఆహ్వానించి, మనదేశంతరపున నిలబడి జపాన్‌వాళ్ళను ఎదిరించేలా చేయాలన్నాడు. ప్రజలకు తరిఫీదు యిచ్చి వారి ప్రతిఘటనాశక్తిని వృద్ధిచేయాలని గాంధీజీ కోరాడు.

ఈ సమాధానాలు గాంధీజీ అభిప్రాయాలను తేటతెల్లం చేస్తున్నాయి. ఇవి 1942 మే నెలలో వ్రాసిన విషయాలు. అప్పటికే గాంధీజీ జపాన్ దురాక్రమణను ఎదిరించి తీరాలనే నిశ్చయానికి వచ్చాడని యివి స్పష్టం చేస్తున్నాయి. అమెరీ వగైరా బ్రిటీషు సామ్రాజ్యవాదులు కాంగ్రెసునాయకులపై వేసిన నిందలన్నీ కల్లలని యివి రుజువు చేస్తున్నాయి. ప్రపంచప్రజల ఎదుట గాంధీజీ, కాంగ్రెసూ, ఫాసిస్టులను ఓడించాలనీ, మిత్రమండలి విజయానికి తాముకూడ దోహదమివ్వాలనీ కోరారనే విషయాన్ని తెలుపుతున్నాయి. ఈ లేఖల ప్రకటన ప్రభుత్వ బూటకాలను బయటపెట్టింది. కాంగ్రెసు దేశరక్షణకు సిద్ధంగా వుందనీ, అందుకే జాతీయప్రభుత్వం కావాలందనీ స్పష్టపరచాయి. కాంగ్రెసు నాయకులను యింకా జైళ్ళలో వుంచడం సత్వరవిజయానికి అటంకం కలిగించడమేనని తెలుపుతున్నాయి.

ఈ లేఖలు కాంగ్రెసునాయకులను విడుదల చేయాలని ఆందోళన చేస్తున్న అమెరికా బ్రిటీషు ప్రజలకు చక్కగా వినియోగించుతాయి. ఆయాదేశాల ప్రజలు, జపాన్ దుండగీడులను ఓడించడానికి పోరాడుతున్న తమబిడ్డల క్షేమం కొరకు, సత్వర విజయం కోసం, తమ ప్రభుత్వాలపై మరింత ఒత్తిడి తెస్తారు. కాంగ్రెసు నాయకులను విడుదలచేయడానికి, జాతీయప్రభుత్వం యివ్వడానికి బ్రిటీషు ప్రభుత్వాన్ని లొంగదీస్తానికి కృషిచేస్తారు.

భారతీయులం మనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ముస్లింజాతుల స్వయం నిర్ణయ హక్కును గుర్తించి కాంగ్రెసు - లీగ్ ఐకమత్యంద్వారా ప్రజా ఐక్యతకు పునాదివేయాలి. జాతీయనాయకుడైన గాంధీ, ముస్లిం నాయకుడైన జిన్నా కలిస్తే బ్రిటీషు ప్రభుత్వాన్ని లొంగదీయగలుగుతారు. అపుడు కాంగ్రెసునాయకులను విడిపించుకోగలుగుతాము. జాతీయప్రభుత్వాన్ని గుంజుకోగల్గుతాము. భారతీయులు కోరే స్వాతంత్ర్యాన్నీ ముస్లింలు కోరే స్వయంనిర్ణయహక్కును సాధించగలుగుతాము.

★ ఘనరాజకీయాలు

ప్రతిష్టంభనను పరిష్కరించడానికి ఇండియాలీగ్ సూచనలు

— కంభంపాటి సత్యనారాయణ

బ్రిటన్‌లో "ఇండియాలీగ్" అను సంస్థ మన స్వాతంత్ర్యవాంఛను గురించి చాలా కాలంనుంచి ప్రచారం చేస్తూంది. వివిధ రాజకీయ పక్షాలకుచెందిన బ్రిటిష్‌పౌరులు అందులో సభ్యులు. లిబరల్, లేబర్‌పక్షాలకు చెందిన పార్లమెంటుసభ్యులు, కమ్యూనిస్టులు దాని నిర్వాహకులు. 1942 ఆగస్టులో కాంగ్రెసునాయకుల అరెస్టువల్ల మనదేశంలో యేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను అంతం జేయడానికి "ఇండియాలీగ్" అనేక సభలు, సమావేశాలు జరిపింది. కాంగ్రెసును గురించి, గాంధీజీని గురించి బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు చేసిన విషప్రచారాన్ని జయప్రదంగా ఎదుర్కొంది. భారతదేశంలో వివిధరాజకీయపార్టీల ప్రాతినిధ్యం గలిగిన జాతీయప్రభుత్వాన్ని స్థాపించవలసిందని బ్రిటిష్‌ప్రభుత్వాన్ని హెచ్చరించింది. అందుకు కాంగ్రెసు నాయకులందనీ విడుదలచేయాలని ఆందోళన చేస్తూంది. నేడు జరిగే ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో భారతీయుల సహకారాన్ని పొందుటకిదొక్కటే మార్గమని దిక్కులు పిక్కటిల్లేటట్లు ఆందోళన చేస్తూంది.

రాజకీయ ప్రతిష్టంభనను అంతం చేయడానికి "ఇండియాలీగు" ఈమధ్య వివరాలతో గూడిన ఒక స్కీమును ప్రచారంచేయ పూనుకొంది. దాని ప్రకారం:

1. ఇండియాలో ప్రజా ప్రతినిధులతో గూడిన జాతీయ ప్రభుత్వం స్థాపించబడాలి. భారతదేశరక్షణను జయప్రదంగా నిర్వహించడానికి అఖిల భారత డిఫెన్సుకమిటీ ఒకటి స్థాపించబడాలి. అందులో యుద్ధశాఖమంత్రి, రక్షణమంత్రి, సర్వసేనాని, చీఫ్ ఆఫ్‌స్టాఫ్, వైస్రాయి కౌన్సిలులో ఒకరు సభ్యులుగా వుంటారు.

2. వైస్రాయి కేవలం సైనికవ్యవహారాలకు మాత్రమే ప్రత్యేకంగా బాధ్యతవహించి యుంటాడు. మిగతా విషయాలలో జాతీయ ప్రభుత్వానికి అధిపతిగా మాత్రమే వుంటాడు.

3. ఇండియా కార్యదర్శి పదవిని రద్దు చేయాలి.

4. సంస్థానాలవ్యవహారాలు యిప్పటిమాదిరిగానే బ్రిటిషు ప్రభుత్వప్రతినిధికి, ఇండియా ప్రభుత్వ ప్రతినిధికి, లోబడి నిర్వహింపబడతాయి.

5. భారత రాజ్యాంగం నుండి విడిపోవడానికి ప్రతిరాష్ట్రం హక్కును కలిగియుంటుంది. ప్రజలు ప్రత్యేకజాతులుగా కలిసి నివసించే ప్రాంతాలన్నీ స్వతంత్ర రాష్ట్రాలు (Autonomous units) గా పరిగణింపబడతాయి. కొత్తరాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరంలోగా విడిపోవాలను సూచనను ఏ రాష్ట్రం ప్రతిపాదించకూడదు. విడిపోవాలని కోరే ప్రజలు ఆరాష్ట్రంయొక్క మొత్తం జనాభాలో 100 కి 75కంటె హెచ్చుగా వుంటేను వోటింగుహక్కు ఇతరులకుండదు. 100 కి 75గురు చొప్పున అనుకూలంగా వోటుచేసిన ప్పుడే తీర్మానం అమలులోకి వస్తుంది. మొత్తం జనాభాలో 100 కి 50 కంటె హెచ్చుగాను 75 కంటె తక్కువగాను [illegible]

ఆరాష్ట్రంలో నివసించే యితర అల్పసంఖ్యాకులకుకూడా వోటింగు హక్కు ఉంటుంది. కాని, మొత్తం వోట్లలో కి మెజారిటీ తీర్మానాని కనుకూలంగా వుండాలి. మొత్తం జనాభాలో సగంమంది మాత్రమే ఉంటే కూడా వోటింగుహక్కు ఆరాష్ట్రంలో నివసించే వారందరికీ ఉంటుంది. మెజారిటీ వోటుమాత్రం తీర్మానాని కనుకూలంగా వస్తే చాలు.

విడిపోయిన రాష్ట్రంగాని, కేంద్రప్రభుత్వం గాని, ఒండొరులపై కత్తికట్టే నిమిత్తం విదేశీ ప్రభుత్వాలతో ఒడంబడికలు చేసుకోకూడదు. సైన్యసమీకరణకు దిగకూడదు.

పై సూచనలతో ఒక మెమొరాండంను మిత్రరాజ్యప్రభుత్వాలకు, గాంధీజీకి, జిన్నాకు పంపుటకు "ఇండియాలీగ్" నిశ్చయించినట్లు తెలుస్తోంది.

మనదేశంలో ప్రధాన రాజకీయ సంస్థలైన కాంగ్రెసు, ముస్లింలీగ్, యూనిటీ ముయొక్క ప్రధానాంశాలతో ఏకీభవించుట కెట్టి ఆక్షేపణ ఉండకూడదు. ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును, అస్పష్టంగా నైనప్పటికీ, కాంగ్రెసు ఇదివరకే గుర్తించింది. విడిపోయేహక్కును కూడా అంగీకరిస్తే విదేశీ ప్రభుత్వాల సహాయంతో దురాక్రమణ జరుగుతుందనే అనుమానానికి అవకాశంలేకుండా రక్షణ లున్నాయి. కలిసి ఉండడమా లేక విడిపోవడమా అనే సమస్యను పరిష్కరించేది ఆయాప్రాంతాలలో నివశించే ప్రజలు. అందువల్ల యీహక్కు కాంగ్రెసుయొక్క ప్రజాస్వామ్య విధానానికి ఏవిధంగాను వ్యతిరేకంగాదు. ముస్లింలీగు కోరుతూన్న హక్కుకూడా యిదే. ఒక్క ముస్లింలీగేకాదు, ముస్లింమజిలీసు, జమీయత్ ఉల్ ఉలేమాలు అహరార్లు మొదలైనజాతీయ ముస్లింలుకూడా ఈహక్కునే కోరుతున్నారు.

కాబట్టి యీ రెండు ప్రధాన రాజకీయ సంస్థలు పై స్కీముయందలి ప్రధానాంశాలను అంగీకరించినట్లయితే, కాంగ్రెసు — లీగ్ ఒడంబడిక సులభసాధ్యమవుతుంది. ఏ అనైక్యతను సాకుగా తీసుకొని సామ్రాజ్యవాదులు యిన్నాళ్లూ అధికారాన్ని తమ హస్తగతం చేసుకుంటూవచ్చారో ఆ అనైక్యత మాయమవుతుంది. అభేద్యమైన జాతీయైక్యత నిర్మింపబడుతుంది. అప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు జాతీయప్రభుత్వస్థాపనను అంగీకరించవలసివస్తుంది. మరోమార్గం వారికి కనపడదు. బ్రిటిష్ ప్రజల ఒత్తిడి యిప్పటికరిచె [illegible] వేయిరెట్లు [illegible] సామ్రాజ్యవాదుల్ని లొంగదీయక మానదు.

ఇట్టి ఐక్యతకై ముస్లింప్రజలు, ముస్లింలీగ్‌లోవున్న కొందరు నాయకులు ఉవ్విళ్లూరుతున్నారు. ఉదాహరణకు సింధుమంత్రివర్గంలో సభ్యుడైన ఎం. హెచ్. గజ్దర్ (ముస్లింలీగ్) యిలా చెప్పాడు: "తిరిగి గాంధీజీ [illegible] రెడితే మనదేశ సమస్యను పరిష్కరించుకో లేకపోయామని సిగ్గుతోనైనా బాధతోనైనా అంగీకరించవలసివస్తుంది. మనదేశ స్వాతంత్ర్యసాధనకు కిటుకు గాంధీజీచేతుల్లో వుంది."

వంజాబ్ మాజీ పార్లమెంటరీ కార్యదర్శి [illegible] అలీ [illegible] (మిగతా [illegible])

★ పంజాబులో

యూనియనిస్టు మంత్రివర్గపు పోకడ

పంజాబ్ రాష్ట్రంలో ముస్లింలీగ్ యొక్క అభివృద్ధిని అరికట్టడానికి, యూనియనిస్టు మంత్రివర్గం రాష్ట్రమంతటి డెప్యూటీ కమీషనర్లకు వివరాలతోసహా ఉత్తరువులను జారీ చేసింది. ప్రభుత్వోద్యోగులు గాని, దానిపై ఆధారపడేవారుగాని, ముస్లింలీగ్‌తో ఎట్టి సంబంధం పెట్టుకోకూడదు. అలా పెట్టుకుంటే, కఠినచర్య తీసుకోబడుతుంది. యూనియనిస్టుమంత్రివర్గంతో సంబంధం వదులుకొని, ముస్లింలీగ్‌లో చేరదలచుకున్న శాసనసభ్యులపై రకరకాల ఒత్తిడి తీసుకొస్తున్నది. ఉదాహరణకు, మాందూత్ నవాబు "సరిగా నడచుకొనకపోతే" భూములన్నీ స్వాహా అవుతాయని పంజాబ్ ప్రధాని బెదరిస్తున్నాడు. గవర్నరుచే డిస్మిస్ చేయబడ్డ షౌకత్ హయత్ ఖాన్ మీద విరంకుశాధికారులు క్రొత్తకేసులెన్నో బనాయించారు. గ్రామ నియోజకవర్గాల నుండి ఎన్నుకోబడిన ముస్లింలీగ్ మెంబర్ల భూములకు నీరు వదలయికాదని బెదరించుతున్నారు.

ఇట్టి ఒత్తిడి ఫలితంగానే పంజాబ్ గవర్నరు, ప్రధాన మంత్రి కలిసి జమాల్‌ఖాన్ లెఘారీని ముస్లింలీగ్‌నుంచి రాజీనామా యిప్పించినట్లు లాహోరులో బలమైన వదంతి ఉంది. ముల్తాన్ డివిజన్ వోటర్లపై ఎక్కువ పలుకుబడిగల లీగుదు నాయకుల్ని ముల్తాన్ కమీషనరు పిలిపించి, యూనియనిస్టు మంత్రివర్గాన్ని బలపరుస్తూ ప్రకటనలు చేయాలని ఒత్తిడి చేశాడు. వారు స్థానికాధికారుల పెత్తనంక్రింద ఉండడం వల్ల, కమీషనర్ ఆజ్ఞను జవదాటలేకపోయారు.

పత్రికలపై దాడి

ఇంతేకాదు, పంజాబ్‌లో పత్రికాస్వాతంత్ర్యం లేకుండా చేయడానికి ఎన్నిచేయాలో అన్నీ చేశారు. "ఇన్‌క్విలాబ్", "ఎహసాన్", "షహాబాజ్", "జమీందార్" అనే నాలుగు ముస్లిం దినపత్రికలూ చాలాకాలంనుంచి యూనియనిస్టు మంత్రివర్గాన్ని, ముస్లింలీగ్‌నూ, బలపరుస్తూ వ్యాసాలు వ్రాసేవి. కాని ఈ రెంటికీ మధ్య చీలిక వచ్చినప్పటినుండి "జమీందార్" తప్ప మిగతాపత్రికలన్నీ ముస్లింలీగ్‌కు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించాయి.

ఇందుకు కారణం లేకపోలేదు. పంజాబ్ గవర్నరు షౌకత్‌హయత్‌ఖాన్‌ను డిస్మిసుచేసినరోజునే, యూనియనిస్టు పార్టీనాయకులు పై ముస్లిం దినపత్రికలన్నింటిపై ఒత్తిడి తీసుకొచ్చి, గవర్నరుచర్యను సమర్థించేలా చేశారు.

"షహాబాజ్" మాత్రం ఇందుకంగీకరించలేదు.

"షహాబాజ్" పత్రిక

ఈ పత్రికకు సంపాదకుడు హాస్సేన్ మైకాష్ అను ఖిలాఫత్ నాయకుడు. చాలాకాలం కాంగ్రెసువాదిగా పని చేశాడు. ఇప్పుడు ముస్లింలీగ్ సభ్యుడు. ఉర్దూపత్రికా ప్రపంచంలో ఈయన చాలా ప్రఖ్యాతిగాంచాడు. ఈయన తన స్టాఫ్‌తోసహా ప్రభుత్వపాలసీని సమర్థించనైనా సమర్థించాలి, లేదా కార్యాలయం విడిచిపెట్టనైనా విడిచిపెట్టాలని ఉత్తరువు జారీచేయబడింది. దీనిపై సంపాదకవర్గమంతా రాజీనామా ఇచ్చి వెళ్లిపోయారు. రెండురోజులవరకూ "షహాబాజ్" పత్రిక విడుదలకాలేదు. ఈలోగా పంజాబ్ ప్రధాని రు. 30,000 యిచ్చి పత్రికను కొనివేశాడు. తరువాత కొన్నాళ్ళకు పత్రిక వెలువడినప్పుడు, దాన్ని ముస్లింప్రజలు లాహోరు వీధులలో బహిరంగంగా తగలబెట్టారు.

ప్రభుత్వ విరాళాలు

"ఎహసాన్" పత్రికాధిపతులు కూడా ముస్లింలీగ్ [illegible] లవే కలిగియున్నప్పటికీ ప్రభుత్వపు విరాళాలపై ఆధారపడి యున్నందున యూనియనిస్టు మంత్రివర్గాన్ని యిప్పుడు ఒక మాదిరిగా బలపరుస్తున్నారు. పై మూడుపత్రికలూ అవగా [illegible] "ఇన్‌క్విలాబ్" [illegible] "ఎహసాన్" [illegible] "షహాబాజ్" [illegible] ప్రభుత్వ [illegible] [illegible] అధారపడుతున్నా పత్రికలు [illegible] యూనియనిస్టు మంత్రివర్గం [illegible] ప్రభుత్వ [illegible] [illegible]

హెచ్చించడం మామూలు. ఉదాహరణకు యీ మూడుపత్రికలకు మొదట ఒక్కొక్కదానికి రు. 5000 చొప్పున ఇచ్చేవారు. తరువాత రు. 15,000 లకు, యిప్పుడు రు. 20,000కు హెచ్చించారు. రు. 25,000 కూడా యిస్తూన్నట్లు వదంతి ఉంది.

ఒక్క "జమీందార్" పత్రికమాత్రం ప్రభుత్వసహాయం పై ఆధారపడకుండా ముస్లింలీగ్ పాలసీనే బలపరుస్తూంది.

హిందూ పత్రికలు

ఇక హిందువులచే నడుపబడు ఉర్దూ పత్రికల విషయం చూదాం. (పంజాబ్ హిందువులు చాలామంది ఉర్దూభాషనే వాడుతారు.) "ప్రతాప్", "ప్రభాద్", "వీరభారత్", "మిలాప్" పత్రికలు కాంగ్రెసు పత్రికలవలె పైకి కనబడతాయి. కాని, యివి నేడు పూర్తిగా హిందూమహాసభ పలుకుబడిక్రింద ఉన్నాయి. ఉదాహరణకు "ప్రభాత్" పత్రిక ఒక సంచికలో యిలా వ్రాసింది:

"పాకిస్థాన్ కావాలనికోరే ఏ వ్యక్తితోను, ఏ సంస్థతోను మేము రాజీచేసుకొనజాలం. అట్టి వ్యక్తికిగాని, సంస్థకుగాని, మేము చెప్పేదేమంటే: "మేము తినను తినం; ఒకళ్లను తిననూ తిననివ్వం."

ఇట్టి వ్రాతలపై వ్యాఖ్యానం అనవసరం.

ఈ పత్రికలన్నీ కాంగ్రెసుపాలసీని మట్టిపాలుజేసి లీగ్-కాంగ్రెసు ఒడంబడికకు వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్నాయి. వీటి నిర్వాహకులు యూనియనిస్టు మంత్రివర్గాన్ని సమర్థించాలని సమిష్టిగా నిర్ణయించుకున్నారు. హిందూమహాసభ నాయకుల ఉత్తరువు ప్రకారమే వారలా చేశారు. జిన్నాతో సంప్రతింపులు భగ్నమయినవెంటనే సర్ చేక్‌చంద్ యీ సమావేశాన్ని తన యింట్లో జరిపాడు.

పరిస్థితులీవిధంగా ఉంటే, పంజాబ్‌లో యదార్థ ఘటనలకు సంబంధించిన విషయాలు బయటివారికి సరిగా తెలియకపోవడంలో ఆశ్చర్యంలేదు.

ఈ ప్రచారాన్ని ఎదుర్కొడానికి ముస్లింలీగ్ తరపున పంజాబ్‌లో రెండు దినపత్రికలను ప్రచురించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పంజాబ్ ప్రధానిపై శిక్షణచర్య

మే 27వ తేదీని ముస్లింలీగ్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ పంజాబ్ ప్రధానిని లీగ్‌నుండి వెళ్ళగొట్టుతూ శిక్షణచర్య తీసుకొనేముందు, పంజాబ్ ముస్లిం విద్యార్థుల ఫెడరేషన్, అనేక జిల్లా ముస్లింలీగ్ శాఖలు, కొన్ని రాష్ట్రశాఖలు, అతని చర్యలను ఖండిస్తూ అతనిపై చర్య తీసుకోవలసిందని కోరాయి. సామాన్య ముస్లింప్రజల కోర్కెకు అనుగుణ్యంగానే ముస్లింలీగ్ నాయకత్వం పంజాబ్ ప్రధానిపై చర్య తీసుకుంది.

మరునాడు రాష్ట్ర ముస్లింలీగ్ సమావేశమయింది. అఖిలభారత ముస్లింలీగ్ కార్యదర్శి లియాఖత్ అలీఖాన్ యిలా ఉపన్యసించాడు:

"గత 7 సంవత్సరాలనుండి యూనియనిస్టుపార్టీ ప్రజలను మోసగించుతూ వచ్చింది. ఆఖరికి వారి ముసుగు తొలగించబడింది. ఒక్క పంజాబీ ముస్లింలకే కాకుండా పంజాబ్ ప్రజలందరికీ యిప్పుడు విషయం బోధపడింది. [illegible] [illegible] లీగ్ [illegible]

[illegible] ప్రశ్నించగా, ఆయన కావర్పింటి [illegible] వెంటనే తీసుకోబోతూన్న కార్యక్రమాన్ని వివరించాడు. అక్కడ జమీందారీవర్గానికి చెందిన స్వార్థపరుల సొంతన్యాయస్థానంలో రైతుల అస్తిహక్కు, స్వాతంత్ర్యానికి భంగంకలిగిస్తూ తీర్పులియ్యబడు "జిర్గా" విధానం అనిపేరు. ఈపద్ధతికి వ్యతిరేకంగా ముస్లింలీగ్ రైతుల్ని సమీకరించబోతోంది. తరువాత కాల్వనీరు పునర్విభజించి, భూములకు నీటిపారుదల యేర్పాటు కలుగజేయాలని ఆందోళన చేయబోతూంది.

సయ్యద్‌గులాం ముస్తాఫా గిలానీ అను ఖిలాఫత్ నాయకుడు ముల్తాన్ డివిజను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఆయన 8 పార్లు రాజకీయఖైదీగా జైళ్లల్లో శిక్షలనుభవించాడు. ఆయన ఇలా చెప్పాడు:

"కాంగ్రెసు-లీగ్ ఒడంబడిక త్వరలోనే సాధ్యం అవుతుంది. అందులో సందేహంలేదు."

ఒక ప్రతినిధి కామ్రేడ్ రమేశచంద్రతో యిలా చెప్పాడు: "మేం తప్పక మా ఆశయంకొరకు బాధలు పడతాం. ఇప్పటికీ మా డెప్యూటీ కమీషనర్ నన్ను బెదరించుతున్నాడు. అయితేనేం ధర్మం మా పక్షానఉంది!"

లియాఖత్ అలీఖాన్

ముస్లింలీగ్ కారదర్శి లియాఖత్ అలీఖాన్ ముందుకర్తవ్యాన్ని గురించి యిలా చెప్పాడు:

"మా మొట్టమొదటి కర్తవ్యం ఏమంటే, ఈ రాష్ట్రంలో ముస్లింలీగ్‌ను చక్కని ప్రజాస్వామ్య పద్ధతులతో నిర్మించడం. కేంద్రశాసన సభలో మేం ఇతరపార్టీలపట్ల ఎట్టి వైఖరి కలిగియున్నామో, అట్టి వైఖరినే అసెంబ్లీ బయటకూడా కలిగియుంటాం. అనగా, ప్రజలకు వినియోగపడే ప్రతి అంశంలోనూ మేం సహకారం చేస్తాం. ప్రజలకు మంచిచేసేటప్పుడు అందరితోను కలిసి పనిచేస్తాం. ఈ పోరాటం కేవలం ముస్లింలీగ్ - పంజాబ్‌ప్రధాని మధ్య పోరాటం కాదు. ఒకవైపు పంజాబ్ ప్రజలకూ, మరొకవైపు నిరంకుశాధికారవర్గానికీ, అభివృద్ధినిరోధకులైన స్వార్థపరులకూ మధ్యజరిగే పోరాటం. గత 50 సంవత్సరాల పంజాబ్ చరిత్రలో ఎన్నడూ అభివృద్ధి నిరోధకులకింత అధికారం లేదు."

ముస్లింలు కాని వారి విషయంలో ఆయన యిలా చెప్పాడు:

"అన్నిమతాల వారికి పంజాబ్ మంత్రివర్గంలో స్థానం ఉండాలి. అట్టి మంత్రివర్గం నిజంగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించినదై యుండాలి. పంజాబ్‌లో నివశించే ప్రజలందరి హక్కులను అది రక్షించేదిగా వుండాలి."

అసాంఘిక ముస్లింలీగ్‌ను గురించి లియాఖత్ అలీఖాన్ ఇలా అన్నాడు:

"లీగ్‌నాయకత్వంక్రింద అనేకం ముస్లింలు ఆత్మరక్షణ సంఘాలలో చేరి, ప్రజల కష్టాలను తగ్గించడానికి పని చేస్తున్నారు. జపాన్ దురాక్రమణను సర్వశక్తులతో ఎదిరిస్తున్నారు."

కాంగ్రెసువాదులపై ఖరీదు

పంజాబ్ వ్యవహారాలలో కాంగ్రెసువాదులెట్టి వైఖరి [illegible] కలిగియున్నారో [illegible] [illegible]

బాలబాలికలకు

●

మీరు పంపే వార్తలను చాలావరకు పెద్దవాళ్ళచేత వ్రాయించి పంపుతున్నారు. అదేమీ బాగాలేదు. మీ వార్తలను మీరే వ్రాసిపంపడం నేర్చుకోవాలి. ఏమైనా తెలియకపోతే పెద్దవాళ్ళ సహాయం తీసికోండి. అబ్బో! ఉత్తరాలు రాయడమే. మాచేత అవుతుందా అని తలచకండి. ఇవిగో మీ బాలసంఘ సభ్యులే వ్రాసిన ఉత్తరాలను చదవండి.

* * * *

తోగోలు
16—6—44

చొద్దమ్మగారికి—

నాకు 9 సంవత్సరాలు. 4 వ క్లాసు చదివాను. మీరు వ్రాసిన వ్యాసాలు చదువుచున్నాను. నేను కూడా బెంగాల్ కరువునిధికి డబ్బు వసూలుచేద్దామనుకొన్నాను. బెంగాలు కరువుపాట మా అమ్మవద్ద నేర్చుకొన్నాను. మొదట్లో నేను ఒక్కదానినే దండుటకు (వసూలు చేయుటకు) అధైర్యపడ్డాను. తెలిసినవారి యిండ్లవద్ద రు 1-7-0 వసూలుచేసినాను. యింట్లో మా అమ్మ, మా అమ్మమ్మవద్ద వసూలు చేశాను. ఇదిచూచి నాతో మరి 20 మంది ఆడపిల్లలు మగపిల్లలు చేరారు. ఇప్పటికి రు 13-3-3 వసూలయింది. చుట్టుపట్లగ్రామాలల్లోకూడా దండాలని (వసూలు చేయాలని) అనిపించింది. 25 రూపాయలు ప్రోగుచేసి బెంగాలుకు పంపుతాను. ఇచ్చట బాలసంఘాన్ని కూడ ఏర్పాటుచేయగలనని ధైర్యం కలిగింది.

ఇట్లు
బి. సరోజిని

* * * *

మొన్న వేసంగి శెలవులకు స్వగ్రామము అయిన అయ్యవారి రుద్రవరం వెళ్ళాను. సమీపములోనున్న కోడకల్లు గ్రామములో తాలూకా రైతు ఎన్నికలు జరుగుతూంటే వెళ్ళాను. ప్రాథమిక విద్య తీర్మానంమీద మాట్లాడాను. రైతుగీతాలు పాడి సాయంత్రం మీటింగుకు రమ్మని రైతుల్ని పిలిచాను.

తర్వాత మా బాబాయిగారి పెండ్లి సందర్భములో బెంగాలు కరువుకు రూపాయలు ప్రోవుచేసినాను. ఇంకో పెండ్లిలో 2 రూపాయలు ప్రోవుచేసినాను. గోపవరం పెళ్ళిలో 13 రూపాయలు ప్రోవుచేసినాను.

బెజవాడలో కాలువ త్రవ్వినపుడు మా పూళ్లో 200 మంది కూలీలున్నారని చెప్పగా, బెజవాడలో చెప్పాము. రైతుసంఘంవారు లారీలు పంపారు.

తర్వాత మాఉదయభారతిలో పిల్లలకు మీటింగుపెట్టి మాట్లాడినాను. ఇసంతా చేసినది ఎవరో తెలుసా, నేనే, టి. లీలను.

* * * *

అబ్బూరు
17—8—43

పుచ్చలపల్లి సుందరయ్యగారికివ్రాయునది ఏమనగా తప్పులున్న క్షమించవలెను.

అబ్బూరు బాలసంఘ పరిస్థితి ఏమనగా బాలసంఘ మేనేజరు బుర్రకథ చెప్పను. మేనేజరైయుండియు పిల్లలనుకొట్టును, పదిమంది పిల్లలముకలిసి 6 పుస్తకములు కొంటిమి. ఆయనదగ్గరవుంచితే నాకు ఇవ్వలేదని దొంగిలించినాడు. గనుక బాలసంఘపడకు ఇంతేనా లేక వేరు ఒకవిధము వున్నదా, బాలసంఘముయొక్క పదవడికయొక్క మార్గములు ప్రజాశక్తిలో ప్రకటించవలెను.

ఇంతేసంగతులు
కొలుసు రాధాకృష్ణమూర్తివ్రాలు

* * * *

మీరుకూడా ఉత్తరాలు వ్రాయడం నేర్చుకోండి. తప్పులుంటాయని భయపడకండి. పోతే, అబ్బూరు అబ్బాయికి ఒకసంగతి చెబుతున్నా. మీ బాలసంఘం మేనేజరు ఇలాంటి పనులుచేస్తే వెంటనే అతన్ని తీసివేయండి. మీ ప్రాంతంలో ఉన్న యువజనసంఘంవారికి [illegible] చేయండి. బాలసంఘాన్ని యువజనసంఘమే చెయ్యకూడదు. [illegible]

—దొడ్డమ్మ

★ మహిళాలోకం

లేడీహోప్ మ్యునిసిపల్ కళాశాల ప్రారంభం వాయిదా వేయవద్దు

గుంటూరు మ్యునిసిపాలిటీ, స్త్రీలకు ప్రత్యేకకళాశాలను స్థాపించడానికి నిశ్చయించింది. గవర్నర్‌సతిచే శంకుస్థాపన కూడ చేయించింది. ఈ వార్తకు ఆంధ్ర మహిళాలోకం అంతాహర్షించింది. స్త్రీ విద్యావ్యాప్తికి ఎన్నోరెట్లు అవకాశం కల్గిందని విద్యార్థినులంతా సంతోషించారు. కృష్ణా గుంటూరుజిల్లా మహిళాసభలలో హర్షించుతూ తీర్మానాలుచేశారు.

కాని ఇంతలోనే పైకళాశాలను యుద్ధానంతరంవరకు వాయిదావేయవలెనిందని కోరుతూ కొందరు పురపాలక సభ్యులు తీర్మానం తీసుకువచ్చారు. మ్యునిసిపాలిటీ ఇందులో కష్టసుఖాలను గుర్తించియే ఇదివరకు ఈ నిర్ణయానికి వచ్చింది. అలాంటప్పుడు హఠాత్తుగా ఈ నిర్ణయాన్ని మార్చప్రయత్నించడం ఆశ్చర్యకరంగావుంది. స్త్రీ కళాశాలను ఇపుడు వాయిదావేయరాదు. స్త్రీలకు ఒక్కకళాశాలయైన లేనిపరిస్థితులలో గుంటూరు మ్యునిసిపాలిటీ ఎంతోమంచిపనికి పూనుకొని, ఇపుడు వెనుకంజ వేయడం భావ్యంగాదని విన్నవించుచున్నాం.

టి. సావిత్రి,
గుంటూరుజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని.
15-6-44

బెంగాల్ కరువు

విశాఖపట్టణంలో 11-6-44న అరెళ్ళ సూర్యనారాయణ మహిళాభవనంలో మహిళా సమావేశం జరిగింది. కరిచిట్టి కామాక్షమ్మగారధ్యక్షత వహించారు. 100 మంది స్త్రీలు హాజరయ్యారు. బాలబాలికల గేయాలతో సభప్రారంభమయింది. శ్రీమతి నివేదితానాగ్ ఎం. ఏ. (బెంగాల్ మహిళా ఆత్మరక్షణా సమితి కార్యవర్గసభ్యురాలు) గారు ఉపన్యసించారు. బెంగాల్ కరువును గురించి, మహిళా ఆత్మరక్షణసమితి కరువునివారణకు చేయుచున్న కృషిని గురించి, మాట్లాడారు. బెంగాలుకు సహాయపడుతున్న ఆంధ్ర మహిళలకు బాలబాలికలకు కృతజ్ఞత చూపారు. శ్రీమతి చూడికుడితమ్మగారు మాటాడుతూ, బెంగాల్ ఆక్రందన ఆంధ్ర మహిళలను మేల్కొల్పిందన్నారు. తమ సోదరీమణుల దుస్థితి, వారికి చేయవలసిన సాంఘిక ధర్మాన్ని గుర్తింపచేసిందన్నారు. మహిళాసంఘాలను బలపరచాలని ముగించారు.

మహిళా సంఘాలు

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకాలో ఇనుగంటి రామతులశమ్మగారు మహిళాసంఘాలను ఏర్పరచుతున్నారు. ఇటీవల రామచంద్రపురం, మండపేట, దుళ్ల, యేడిద గ్రామాలలో మహిళా సంఘాలేర్పరచారు.

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా రామాపురంలో 7-6-44న మహిళా సమావేశం జరిగింది. మహిళాసభ జరగడానికి ఇదే ప్రథమ పర్యాయం. అయినా చాలామంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బి. శ్రీదేవమ్మగారధ్యక్షత వహించారు. శిశుపోషణ, ఆహారపదార్థాల పొదుపు, బి. యన్. రావు కమిటీ బిల్లును గురించి అనేకులు మాట్లాడారు.

కృష్ణాజిల్లా వెల్దిపాడు గ్రామ మహిళా సంఘ సభ్యుల సాధారణ సమావేశం 28-5-44న జరిగి నూతన కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది. కాంగ్రెసునాయకులను విడుదలచేయాలని; దేశముఖ్‌యాక్టును రాష్ట్రప్రభుత్వాలు వెంటనే అమలు పరచాలని కోరుతూ తీర్మానించబడింది.

(3వ పేజీ తరువాయి) వీరు సివలైనకాంగ్రెసు పాలసీని అమలుపరుస్తున్నారు. హిందూ ముస్లిం ఐక్యతకై పాటుపడుతున్నారు. నేడు యూనియనిస్టు మంత్రివర్గానికి వ్యతిరేకంగా ముస్లింలీగ్ తీసుకొనేచర్యలు పంజాబ్ రాజకీయాలలో ప్రజాస్వామ్యవిధానానికి దారితీయగలవని నమ్ముతున్నారు. ఇట్టివారిలో చాలా మందిని పంజాబ్ మంత్రివర్గం అనేక నిర్బంధాలకు గురిచేసింది. ఆగస్టు ఘటనలలో వీరికి యెట్టి సంబంధం లేకపోయినప్పటికీ అనేకమంది జైళ్ళలోను ఇంటరన్ మెంటు లోను ఉన్నారు. అనేకమందికి వాక్స్వాతంత్ర్యంలేదు. వీరంతా ముస్లింలీగ్ కూ కాంగ్రెసుకూ మధ్య రాజీఅవసరమని భావిస్తున్నారు. ముస్లింప్రజలకు స్వయంనిర్ణయహక్కు ఉండాలంటున్నారు. గాంధీ విడుదల కాగానే యీరెండు ప్రధాన రాజకీయ సంస్థల మధ్య (కాంగ్రెసు, ముస్లింలీగ్) ఒడంబడిక [illegible] ఆశిస్తూ వీరు విజయటివారికి జైళ్ళలోను సందేశాలలోను స్పష్టీకరిస్తున్నారు. పంజాబ్ ముస్లింలీగర్లు తమ సంస్థను ప్రజాస్వామ్య పద్ధతులపై రాష్ట్రమంతటా వ్యాపింపజేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుకొస్తున్నారు. కాంగ్రెసుతో రాజీ చేసుకోవాలని కోరుతున్నారు. కాంగ్రెసువాదులలో చాలామంది ముస్లింల స్వయంనిర్ణయహక్కును గుర్తించడానికి తమ సంసిద్ధతను తెలియజేస్తున్నారు. ముస్లింలీగ్‌లోవున్న రాజకీయ [illegible] పట్ల సంతోషం వెలిబుచ్చుతున్నారు. పంజాబ్‌లో కాంగ్రెసు [illegible] ఐక్యత [illegible] అవసరమని [illegible] కాంగ్రెసు ముస్లింలీగ్ [illegible] అర్థంచేసుకొంటున్నారు. [illegible] ప్రజల [illegible] గుర్తిస్తున్నారు.

మన స్వాతంత్ర్యసిద్ధికి మిత్రరాజ్య ప్రజల అండ

అమెరికా ప్రభుత్వ ఉపాధ్యక్షుడైన హెన్రీవాలెస్ చుంకింగులో చైనా ప్రభుత్వాధ్యక్షుడైన మార్షల్ ఛంగ్-కై-షేక్‌తో సంప్రతింపులు జరిపిన ఫలితంగా ఉభయుల సంతకాలతో యీక్రింది సంయుక్తప్రకటన గావింపబడింది:

"ఆసియాఖండంలో పరాధీనదేశాలన్నిటికి స్వపరిపాలనాహక్కును గుర్తించి, స్పష్టమైనట్టియు-ఆచరణయోగ్యమైనట్టియు, గడువులోపల అట్టి స్వపరిపాలన యేర్పడ్డానికి రాజకీయంగాను, సామాజికంగాను, చర్యలు తీసుకోవాలి. ఇది సాధ్యమైనంతత్వరలో జరగాలి"

ఈ సంయుక్త ప్రకటనయొక్క అర్థం ఏమిటి?

ఇండియావంటి పరాధీనదేశాలలో నివశించే ప్రజలు ఉత్సాహంగా యుద్ధనిర్వహణకు తోడ్పడకపోతే, అమెరికా - చైనాలు ఒంటిగా జపాన్‌నుఓడించడం దుర్లభమనేవిషయాన్ని వీరుభయులు గ్రహించారు. అందుకై ఆయాదేశాల ప్రజలకు స్వపరిపాలనాహక్కును గుర్తించాలని ప్రకటిస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అట్టిహక్కును గుర్తించనందున 40 కోట్లమంది భారతీయులను యుద్ధకృషికిసమీకరించలేకున్నారు. కాబట్టి చైనా-అమెరికా ప్రజలతరపున ఛంగ్-కై-షేక్, వాలెస్‌లు గావించిన పైప్రకటన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వైఖరికి సమ్మెటదెబ్బ అని చెప్పవచ్చు.

ఇంగ్లండు, ఐర్లెండు దేశాలలో విద్యనభ్యసించే భారత విద్యార్థుల ఫెడరేషన్ సమావేశంలో రెజినాల్డ్ బ్రిడ్జిమన్ అను బ్రిటిషుప్రముఖుడు యిలా ఉపన్యసించాడు:

"భవిష్యత్తులో ప్రపంచప్రజల స్వాతంత్ర్యం భారతీయుల స్వాతంత్ర్యంపై ఆధారపడి యుంటుంది. బ్రిటిష్ ప్రజలు యుద్ధంలో అంతిమ విజయానికి ఎంతప్రాధాన్యత నిస్తున్నారో, యీసమస్యకుకూడ అంత ప్రాముఖ్యత నిస్తున్నారు."

ఈ సమావేశంలో యుగోస్లావ్‌ప్రతినిధి ఇలాచెప్పాడు:

"మనకు శత్రువులైన ఫాసిస్టుముండగీండ్లు అనైక్యతను బోధించారు. అందువల్ల అనేక దుష్ఫలితాలు కలిగాయి. ఇకముందు అట్టి అనైక్యతకు ప్రపంచంలో స్థానంలేకుండా చేదాం. భారతదేశానికి స్వాతంత్ర్యం, శక్తి, కలిగిననాడు ప్రపంచ సౌభాగ్యానికి మార్గం సరిచేయబడుతుంది."

ఈ అభిప్రాయాలు లండన్‌లో సమావేశమైన విద్యార్థి ప్రతినిధులవి మాత్రమేగాదు. భారతదేశ స్వాతంత్ర్యంకొరకు ప్రపంచ ప్రజలెంత తహ తహ లాడుతున్నారో వీటివల్ల బోధపడుతుంది.

(2వ పేజీ తరువాయి) ముస్లిం విద్యార్థి మహాసభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ - లీగ్‌ల మధ్య గౌరవప్రదమైన రాజీజరుగుటకు నేడు మంచి అవకాశం ఉందని స్పష్టపరిచాడు. ఎందువల్లనంటే, యీ రెండుసంస్థలు భారతదేశ స్వాతంత్ర్యాన్ని కోరుకున్నాయన్నాడు. బ్రిటిష్ ధర్మకర్తృత్వం ఉభయ పార్టీలకు కూడా అక్కరలేదన్నాడు.

మహాత్ముడు జైల్లో నిర్బంధింపబడియున్నంతకాలం నిస్సహాయులై యున్నాడు. ఇప్పుడలాకాదు. తన ప్రజలమధ్యకు వచ్చి చేరుకున్నాడు. జాతీయశక్తులకు నాయకత్వం వహించి, సరియైన మార్గంలో నడుపగల అవకాశం, స్వేచ్ఛ, యిప్పుడు లభించాయి. రాజకీయప్రతిష్టంభనలో అంతా వినుదెత్తిపోయి ఉన్నారు. పరిష్కారమార్గం కొరకు మహాత్మునివైపు చూస్తున్నారు. వివిధ రాజకీయపక్షాలమధ్య అనైక్యత ఒక్కటే ప్రతిష్టంభనకు కారణమని సామ్రాజ్యవాదులు పదే పదే పలుకుతూ వచ్చారు. ఆ పవాలుకు గాంధీజీ జవాబుచెప్పడం అవసరం. కాంగ్రెసు-ముస్లింలీగుల మధ్య అభేద్యమైన ఐక్యతను నిర్మించి జాతీయ ప్రభుత్వస్థాపనకు ముందడుగు వేయడమవసరం. వైస్రాయిలు, అటూ ఇటూ తెన్నాలు, గాంధీజీని తిరస్కరించుగాక. అయినా నిరుత్సాహపడనవసరంలేదు, ముస్లింప్రజల స్వయం నిర్ణయహక్కును గుర్తించి, జిన్నామిత్రులను కంటేఅతడు హృదయపూర్వకమైన వస్నావం ఇస్తాడు. భారతదేశం మనది; మన జాతీయ వాంఛను సఫలమొనర్చుకోడానికి భారతీయులమైన మనం కలిసి పనిచేయాలి. సామ్రాజ్యవాదులు గాంధీజీకి జాతీయప్రభుత్వం [illegible] కరించారు. జిన్నాకు పాకిస్తాన్ తిరస్కరించారు. అట్టి సామ్రాజ్యవాదుల్ని ఉభయులు కలిసి లొంగదీయవచ్చు. వాతావరణంకూడా యిందుకనుకూలంగావుంది. ప్రతిష్టంభనను అంతరించేయడానికి మహాత్ముడు వేయబోయే మొదటి అడుగుకొరకు దేశమంతేకాదు, ప్రపంచం అంతా ఎదురుచూస్తోంది.

(11 వ పేజీ తరువాయి)

ఇట్టి పుత్రరత్నమునుకనిన ఆంధ్రమాత ధన్యురాలు! వీరిజీవితము మిగుల ధన్యమైనది; ఆంధ్రయువజనులకు ఆదర్శమూర్తియైన యీ మహామహుని వర్ధంత్యుత్సవము లను ఆంధ్రదేశమందంతటనుసలిపి, వారి జీవితాదర్శములకు నూతనజీవమును కలుగజేయుట ఆంధ్రుల విద్యుక్తధర్మమైయున్నది. 1944 సంవత్సరం జూలైనెల 13 వ తేదీన వీరి వర్ధంత్యుత్సవమును బెజవాడలోని రామమోహనధర్మగ్రంథాలయమునందు జరుపుటకు నిశ్చయించబడింది. ఇటులనే ఆంధ్రదేశములో ప్రతిచోటను వారి వర్ధంత్యుత్సవమును జరుపవలెనని ఆంధ్రమహాజనులను ప్రార్థించుచున్నాము.

ఇట్లువిన్నవించు,
అయ్యదేవర కాళేశ్వరరావు
పెద్దిభొట్ల వీరయ్య
ఆచంట లక్ష్మీపతి
తుర్లపాటి వెంకటేశ్వరరావు
స్వామి నారాయణానందసరస్వతి
తాపీధర్మారావు
పాటిబండ మాధవశర్మ
కానూరి వీరభద్రేశ్వరరావు
చదలవాడ పిచ్చయ్య
మద్దుకూరి చంద్రశేఖరరావు
మాడపాటి హనుమంతరావు
గొబ్బూరి వెంకటానందరాఘవరావు
రాయసం వెంకటశివుడు
మల్లంపల్లి సోమశేఖరశర్మ
ప్రొఫెసరు మామిడిపూడి వెంకటరంగయ్య
అయ్యంకి వెంకటరమణయ్య
వేటూరి ప్రభాకరశాస్త్రి
పండిత మల్లాది సూర్యనారాయణశాస్త్రి
ఆదిరాజు వీరభద్రరావు
పిలకా గణపతిశాస్త్రి
శివశంకరశాస్త్రి
[illegible]
గాడిచర్ల హరిసర్వోత్తమరావు
శ్రీమతి [illegible]
డాక్టరు కొ. అచ్చమాంబ
కవితిలక కాంచనపల్లి కనకమ్మ
డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచారి
డాక్టరు ఆర్. సీతారామశాస్త్రి
[illegible]
[illegible]

బెంగాల్ మంత్రివర్గానికి ఇది విజయంకాదు

బెంగాల్‌లో ప్రాథమిక విద్యావిధానాన్ని మార్పుగావిస్తూ లీగ్ మంత్రివర్గం ఒకబిల్లును ప్రతిపాదించింది. దాని ప్రకారం రాష్ట్రానికంతకూ ఒక ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌బోర్డు ఉంటుంది. అందులో ప్రాబల్యం ప్రభుత్వోద్యోగుల కుంటుంది. రాష్ట్రమందలి ఎలిమెంటరీ విద్యావిధానం వీరి చెప్పుచేతుల్లోఉంటుంది.

ఇట్టి అభివృద్ధి నిరోధకమైన బిల్లును ముస్లింలీగ్ మంత్రివర్గం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. దీన్ని ప్రవేశపెట్టరాదని పత్రికలు, ప్రజా సంస్థలు తీవ్రమైన ఆందోళన చేశాయి అయినా, లీగ్ మంత్రివర్గం నపేమిరా అని, తన నిర్ణయాన్ని మార్చుకోలేదు పార్లమెంటరీ కార్యదర్శులలో కొందరు రాజీనామాలిచ్చారు. ఈ నెల 21 వ తేదీని వ్యతిరేకపక్షాలవారు మంత్రివర్గంలో ఒకనిమీద విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టారు. దానికి అనుకూలంగా 106 వోట్లు, ప్రతికూలంగా 119 వోట్లు వచ్చాయి. తీర్మానం వీగిపోయింది.

మంత్రివర్గానికి యీ మెజారిటీ ఎలా వచ్చింది? బెంగాల్ శాసనసభలో యూరపియన్ సభ్యుల వోట్లు లేకపోతే లీగ్‌మంత్రివర్గానికి మెజారిటీ వుండదు. ఇప్పుడుకూడా 22 రు యూరపియన్‌సభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని వ్యతిరేకించియుండకపోతే, అది నెగ్గియుండేది.

వ్యతిరేకపక్షంవారు మరొకరోజున రెండవ విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టబోతే, గవర్నరు అందు కవకాశం యివ్వకుండా అసెంబ్లీని వాయిదావేశాం అన్నాడు, మంత్రివర్గం యీచర్యను సమర్థించింది

ముస్లింలీగ్ మంత్రివర్గం ప్రజాభియాన్ని నిర్లక్ష్యంచేసి, యూరపియన్‌సభ్యుల ఓట్లపై ఆధారపడేవిధానాన్ని విడిచిపెట్టాలి. ప్రతిపక్షాలతో సంప్రతించి, బిల్లులో తగినసవరణలను తీసుకురావడమవసరం. అప్పుడే లీగు మంత్రివర్గం ప్రజామంత్రివర్గ మనిపించుకుంటుంది.

ఇప్పుడు మంత్రివర్గానికి లభించిన విజయం విజయమనిపించుకోదు.

★

వార్తలు — విశేషాలు

● దేశంలోవున్న ప్రధాన రాజకీయ పార్టీలు, సంస్థలు ఐక్యతద్వారా జాతీయ ప్రభుత్వస్థాపనకు ముందంజవేయవలసిందని కోరుతూ బీహార్‌రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తీర్మానించింది.

● ఈమధ్య 6 వారాలు వైద్యసహాయం చేసివచ్చిన మెడికల్‌విద్యార్థుల గౌరవార్థం మద్రాసులో బహిరంగసభ జరిగింది. పట్టణ ముస్లింలీగు కార్యదర్శి రజాఖాన్ సభకు అధ్యక్షతవహించారు.

● ఒకఆస్సాం తేయాకుతోటలో విపరీతమైనవర్షం కురుస్తూంటే, కార్మికులొక ఇంట్లో తలదాచుకున్నారు. వర్షంవల్ల ఆయిల్లు కూలి, 304 గురు కార్మికులు చనిపోయారు.

● రెండు సంవత్సరాలక్రితం ఇండియాలో జరిగిన అరాజకచర్యలకు బాధ్యులెవరంటూ చర్చించడమానీ, భారతదేశ ప్రతిష్టంభనను అంతంచేయవలసిందని బ్రిటిష్ ప్రభుత్వానికి డెయిలీవర్కర్ పత్రిక (కమ్యూనిస్టు) వ్యాసం వ్రాసింది.

● యు. పి. రాష్ట్ర ముస్లింలీగు కార్యదర్శి, నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్, "కస్తూరిబా స్మారకసంఘా"నికి అధ్యక్షుడుగా ఉండుట కంగీకరించారు.

● మలబార్‌లో 7 సంవత్సరాల లోపు వయసుగలిగిన బిడ్డలకు అమెరికన్ ఆంబ్యులెన్స్ యూనిట్‌వారు ఉచితంగా పాలను సప్లయ్ చేయడానికి 800 టన్నుల పాల డబ్బాలు పంపబోతున్నారు.

● ఇండియాలో వ్యవసాయాభివృద్ధికిగాను 1000 కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి, 15 సంవత్సరాలలో 100 కి 100 చొప్పున ఉత్పత్తిని అధికంచేయడానికొక స్కీము తయారైవుంది. అది "ఇంపీరియల్ కౌన్సిల్ ఆఫ్ ఎగ్రికల్చరల్ రీసెర్చి" అను సంస్థయెదుట పెట్టబడింది.

● పురుషులతోబాటు స్త్రీలకు రాజకీయాలలోను, ఆర్థిక విషయాలలోను, వైవాహిక జీవితంలోను, సమానహక్కులు ఉండాలనే ఉద్యమం అరబ్బుదేశాలలో వ్యాపించుతోంది. కెయిరోలో (ఈజిప్టులో) జరుగనున్న అరబ్బు మహిళా సహాసభలో యీ విషయం చర్చకు రాబోతూంది.

● పంజాబ్ ప్రధానిపై ముస్లింలీగు తీసుకున్న శిక్షణచర్యను బలపరుస్తూ పంజాబ్ రాష్ట్ర ముస్లింవిద్యార్థుల మహాసభ తీర్మానం గావించింది. పంజాబ్‌రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయుటకు చర్యలుతీసుకోవలసిందని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

● లండన్‌లో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడైన కా. మేడ్‌డాంగే భారతదేశ కార్మికుల దారుణ పరిస్థితులను గురించి బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ నాయకులకొక మెమోరాండం యిచ్చాడు. ప్రధాన పరిశ్రమలలోని కార్మికుల కోర్కెలను వివిధకోర్కెలను తెలియజేశాడు.

● దేశంలో ఆహారపదార్థాల కొరతకు, అంటువ్యాధులకు, ముఖ్యంగా బెంగాలులో గత సంవత్సరం వ్యాపించిన కరువుకు గల కారణాలేవో తెలుసుకొని, ఇకముందు అట్టివి సంభవించకుండా చూడానికి సూచనలు గావించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక విచారణాసంఘాన్ని నియమించుటకు నిర్ణయించింది.

● ఇండియాలో నేడు [illegible] పరిశ్రమ [illegible] ఉన్నందున [illegible] భారత పారిశ్రామికులు [illegible] ప్రకటిస్తున్నారు.

అధికాహారోత్పత్తికై రైతుల పోరాటం

ఉయ్యూరు ఫిర్కా-వేమండ గ్రామంలో పెద్దకాలువ మరమ్మతుకు లోగడ ప్రతిసం వత్సరం స్థానికపెత్తందార్లు జమీందారువద్ద నుండి కొంతతీసుకొని, అందులో కొంత వసుద్దార్లకు కొంత శానెదార్లకు లంచం పెట్టి, కొంత తాము స్వలాభంకొరకు ఖర్చుపెట్టుకొని, మిగతా 2 లేక 3 వందల రూపాయలతో మరమ్మతు చేయించుతూ ఉండేవారు. ఈ సంవత్సరం రైతులందరి అంగీకారంమీద రైతుసంఘమే బాధ్యతతీసుకొని, జమీందారువద్ద రు 7000 శాంక్షన్ చేయించుకొని కాలువను మరమ్మతు చేయించింది. రైతుసంఘవర్కర్లే పెట్టుబడిపెట్టి, బాగుచేయించారు. కాని, జమీందారు, తాను శాంక్షన్‌చేసినమొత్తాన్ని యింతవరకు చెల్లించ లేదు.

గ్రామపెత్తందార్లు సక్రమంగా చేయని పనిని రైతుసంఘం కొనసాగించింది. ఈవిషయాన్ని జమీందారు గుర్తించి, వెంటనే ఖర్చులు యిచ్చివేసి, రైతులతో సహకారం చేయవలసిందని కోరుతున్నాం.

15 వేలబస్తాల ధాన్యంపంటకు అవకాశం

దివితాలూకాలో, లంకపల్లి - మాజేరు గ్రామాలకు సంబంధించిన మెట్టభూమి 1000 యకరాలుఉంది. ఇందులో ప్రస్తుతం ఏపంట పండదు. భీమనది ఛానెల్‌నుండి కాలువతవ్వి, బందరు - చల్లపల్లిరోడ్డుకు సంతెవకడితే, యీ భూమి చక్కగా సాగుఅయి 15000 బస్తాల ధాన్యంపండుతుంది. ఇదివరకు తాలూకా రైతుసంఘం 1942, 1943 సంవత్సరాలలో కృష్ణా ఈస్టెరన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి మెమొరాండము లిచ్చుట ద్వారాను, పిటీషన్లుపెట్టి అందోళన చేయుట వల్లా పి. డబ్లియు. డి. వారు ఈ సంవత్సరం పనిని పూర్తిచేస్తామన్నారు.

1944 జనవరిలో పి. డబ్లియు. డి. వారు యిచ్చట క్యాంపుచేసి, ప్లానులు తయారుచేసి, పైకి పంపారు. కాని, యింతవరకు స్కీమును గూర్చి ప్రభుత్వం ఏమి చేసినదీ తెలియదు.

పాగుచేయు తరుణం సమీపించింది. కనీసం బందరు - చల్లపల్లిరోడ్డు 12 మైళ్ళ 2 ఫ. వద్దమున్న మురుగుతూముద్వారా యీ సంవత్సరం నీటిని సప్లయిచేస్తే, కాలువలు తీయవలసిన అవసరం లేకుండానే 300 యకరాల భూమిని పాగుచేసి 4500 బస్తాల ధాన్యం పండించవచ్చునని; అట్టి సౌకర్యాన్ని కలుగ చేయవలసిందని కోరుతూ శ్రీ కోనేరు కుటుంబరావుగారు వ్రాస్తున్నారు.

అమోనియా ఎరువు అవసరం

చినగంజాం ప్రాంతంలో 18 గ్రామాల రైతులు రాగిపంటను పండించి జీవిస్తారు. దీనికి అమోనియా ఎరువు అత్యవసరం. రైతులు యిప్పుడు వరినార్లుకూడా పోయ వారంలోవారు. అమోనియాలేనిది వరినార్లు పెరగవు. దొంగమార్కెట్లలో దివిసిశ్రతుల్లు [illegible]

రూపాయికి ముప్పావుసేరు చొప్పున అమ్ముతున్నారు. అందువల్ల బహుకొద్దిమందికి మాత్రమే యిది అందుబాటులోవుంది. సామాన్యరైతులకు ఎరువు లభించనందున, నార్లు చెడిపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే యీ ప్రాంతాలకు అమోనియా ఎరువును చౌకధరలకు సప్లయి చేయవలసిందని శ్రీ ఎం. మాధవరావుగారు వ్రాస్తున్నారు.

ఇనుము, కలప, సప్లయిచేయాలి

పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి యిలా ప్రకటిస్తున్నారు:

వ్యవసాయ పనిముట్లకు కావలసిన ఇనుము, కలప, కంట్రోలు రేటుకు సప్లయి చేయడాన్ని గురించి వ్యవసాయశాఖ డైరెక్టరుగారు గతమాసం విశాఖపట్నం సందారంలో మాటాడుతూ అక్టోబరు వరకు ఇనుమును కంట్రోలు రేటుకు సప్లయి చేయజాలమని అన్నారు. అప్పటినుండి మా జిల్లారైతుసంఘం, అధీన రైతుసంఘాలు, యీ సమస్యపై తీవ్రంగా అందోళన చేస్తున్నాయి. కనీసం పారలు, కర్రులు, నాగటదుంపలు, ఏటికర్రులు వగైరా పనిముట్లను ప్రతి తాలూకాలో కొన్ని సెంటర్లలో కంట్రోలు రేటుకు వెంటనే అమ్మించడం అవసరం. ఈ విషయాన్ని గురించి జిల్లాకలెక్టరుకు, అగ్రికల్చరల్ డైరెక్టరుకు 15—6—44 వ తేదీని వ్రాసియున్నాం. కాబట్టి ప్రభుత్వం వెంటనే తగు శ్రద్ధ తీసుకొని, కనీసం పైవాటినైనా కంట్రోలు రేట్లకు సప్లయి చేయవలసిందని కోరుతున్నాము.

పర్చూరు కేంద్రపొగాకు రైతుల మహాసభ

పై సభ యీ నెల 14 వ తేదీని శ్రీ ఘంటా గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతకింద జరిగింది. ఏడెనిమిది గ్రామాలనుండి రైతులు వచ్చారు.

గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులైన శ్రీ కొల్లా వెంకయ్యగారు, మార్కెటింగ్ ఎడ్వైజరు శ్రీ పి. వి. ఎస్. శ్రేష్టిగారు, ఇంకా యితర ప్రముఖులు పొగాకు రైతుల యెదుర్కొనే వివిధ సమస్యలపై ఉపన్యసించారు. సమావేశంలో యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

1. అమోనియాసల్ఫేట్, బొగ్గు, కట్టె, కిరసనాయిలు, వ్యారను సామగ్రి, పొగాకు మార్కెటింగ్ కమిటీద్వారా ప్రభుత్వం సప్లయిచేయాలి.

2. ముందుగా బ్యారన్ సామగ్రి, కట్టె, బొగ్గు సప్లయి చేయగలిగేటందుకు మార్కెటింగ్ కమిటీకి ప్రభుత్వం అప్పుగా 5 లక్షల రూపాయలివ్వాలి.

3. ఇప్పుడున్న వర్జీనియా కమిటీని రద్దుచేయాలి.

4. ఇతరదేశాలకు ఎగుమతి చేయడానికి ఎట్టి ఆటంకాలులేకుండా పెర్మిట్లియ్యవ్వాలి.

దామాషా నీటిపంపకము రద్దు కాకూడదు

ఉభయగోదావరి జిల్లాలమధ్య దామాషా నీటి పంపక విధానం అమలులో ఉన్నందున తమ కన్యాయం జరుగుతూందని "పశ్చిమ గోదావరిజిల్లా డెల్టా రైతుసంఘం" అనే పేరుతో ఈమధ్య జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఇది అర్థంలేని తీర్మానమనీ; ఆయకట్టునుబట్టి రెండు జిల్లాలకు నీటి పంపకంచేయడంవల్ల ఎవరికీ అన్యాయం జరగదనీ, తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశంలోను (15—6—44), రామచంద్రపురం తాలూకా రైతుసంఘ జనరల్‌బాడీ సమావేశంలోను (11—6—44) తీర్మానాలు జరిగాయి. ఈరెండు జిల్లాల రైతులకు లేనిపోని తగాదాలుపెట్టి, రైతు వుద్యమాన్ని విచ్ఛిన్నంచేయడానికి కొందరు స్వార్థపరులు రెచ్చగొడుతూన్న ఆందోళన ఇదని కొత్తపేట తాలూకా సమావేశం భావించింది. దామాషా పంపక విధానం రద్దుకాకూడదని రెండు సమావేశాలు నొక్కిచెప్పాయి.

ధాన్యం ధర కంట్రోలు విషయంలో పంచి ఖరీదు, బండిబాడుగ అన్నీకలిపి ధర నిర్ణయించడంవల్ల రైతుకు అన్యాయంజరుగుతుందని రామచంద్రపుర సమావేశం తీర్మానించింది. రైతుకు తన గాదెవద్దనే రు. 11 లు గిట్టేలా ధర కంట్రోలుచేయాలని తీర్మానించింది.

కొత్తపేటసమావేశం జమీందారీ ఉద్యోగుల అక్రమాలను గురించి ఒక తీర్మానం చేసింది. జమీందారీ గ్రామాల్లో భూములు జాయింటు పట్టాలకింద ఉంటున్నాయి. పట్టాలో గల ఏఒక్క ఆసామిగాని పన్ను కట్టకపోతే, జమీందారీ అధికారులు పట్టాలోగల మిగతా వారి భూముల్నికూడా వేలం వేస్తున్నారు. ఇది అక్రమం. కాబట్టి వెంటనే జాయింటు పట్టాలను విడదీయాలని జమీందారునికోరుతూ తీర్మానించారు.

గంటి, పలివెల, అవిడగ్రామాల మెరక భూముల సాగుకు ప్రభుత్వం రు. 31,800 లు ఖర్చుపెట్టి కాలవ తవ్వించుటకు నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వెంటనే అమలు జరపాలని పై సమావేశం తీర్మానించింది. స్థానిక సమస్యపై మరికొన్ని తీర్మానాలు చేశారు.

సభకు పోలీసుల నిరోధం

కావలిలో 15—6—44 వ తేదీ రాత్రి ప్రజాసేవా సంఘంవారి యాజమాన్యాన అధికాహారోత్పత్తిని గురించి బహిరంగసభ జరుగుతుందని, నవయుగ విజ్ఞాన ప్రచారక మండలివారి వైజ్ఞానిక కార్యక్రమం జరుగుతుందని, దండోరా మూలంగా తెలియజేయబడింది. సభలో ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు కూడా ఉపన్యసించడానికి వచ్చారు. అకస్మాత్తుగాపోలీసులు ఒకలారీలో ప్రత్యక్షమై, సమావేశం జరుగకూడదని నిషేధాజ్ఞను జారీ చేశారు. మరునాడు స్థానిక ప్రజాసేవాసంఘం జనరల్‌బాడీ సమావేశమై, సమావేశాన్ని నిషేధించినందుకు పోలీసుల చర్యను ఖండిస్తూ తీర్మానం గావించారు.

దొంగవ్యాపారస్తుని ఆటకట్టింది

బెజవాడలో ఇనుము వ్యాపారస్తులు కంట్రోలు ధరకు తమకు సప్లయి అయ్యే సరుకును ప్రజలకు అధికధరలకు అమ్ముతున్నారు. దీనివల్ల రైతులకు కలుగుతూన్న నష్టకష్టాలను గుర్తించి పట్టణ ఆహారకమిటీ వలంటీర్లు ఈ దొంగవ్యాపారాన్ని అరికట్టపూనుకున్నారు. ఈనెల 20 తేదీని కొంత ఇనుము పట్టణానికి వచ్చిందని తెలిసింది. మరునాడు బెల్లపు శోభనాద్రి అన్నాలింగయ్య అనే ఇనుము వర్తకుని వద్దకు వెళ్ళి కొంత సరుకు కావాలన్నాడు. శోభనాద్రి ప్రజల కోసం పాటుపడే యువకుడని ఎరిగిన ఆ వర్తకుడు మొదట ఇవ్వనన్నాడు. శోభనాద్రి మళ్లా వచ్చి గట్టిగా అడిగేసరికి ఇవ్వక తప్పిందికాదు. అదేసమయాన వచ్చిన మరి ఇద్దరికి కూడా ఇప్పించాడు.

ఆ సాయంత్రం బెజవాడతాలూకా రైతుసంఘఆఫీసు కార్యదర్శి, శోభనాద్రికలిసి ఒక రైతుకు ఇనుము ఇప్పించడానికి ఆ కొట్టుకే వెళ్లారు. సరుకు అయిపోయిందని వర్తకుడు మొండిచేయ చూపబోయాడు. అలాఅంటూనే వెళ్లి ఎవరినో నలుగురిని తీసుకొచ్చి, ఖిల్లులు రాసి వారికి సరుకు ఇచ్చాడు. ఇదేమిటయ్యా అంటే-వాళ్లు అంతకుముందే వచ్చి-వెళ్లా [illegible] అన్నారని సమాధానం. వచ్చిన సరుకెంతఅని అడుగుతే 3½ టన్నులని చెప్పాడు. రసీదు తీసిచూస్తే 4 టన్నులని బయటపడింది. ఆపైని గోదాను లోపలికివెళ్లిచూడగా మొత్తం 50 చువ్వలున్నాయి. వాటిలో 28 చువ్వల నొక గుంటూరువర్తకునికి అమ్మినట్టు లేబుళ్ళు కట్టిఉన్నాయి. గుంటూరు వర్తకుని కెందుకు అమ్మావు; మాకివ్వమన్ని అడుగుతే వీలులేదు పొమ్మన్నారు. సగం సరుకు గుంటూరువర్తకునికి అమ్మడమే కాకుండా, మిగతాది తన చుట్టుప్రక్కల వ్యాపారస్తుల కమ్మినట్లు రసీదులు రాసిఉన్నాయి. రైతువర్కర్లు ఈబండారంఅంతా బయటపెట్టారు. దానిపై వర్తకుడు రైతువర్కర్లను దాటుగావిలిచి బుట్టలో వేసుకోదలిచాడు. కాని రైతువర్కర్లు సర్కిల్ ఇన్‌స్పెక్టరుని పిలిచి, ఈదొంగవర్తకునివిషయం చెప్పి [illegible] గించారు. ఎవరెవరికి ఎంతసరుకు అమ్మాడో ఆ లెక్కంతతీసి సరుకులోవహా [illegible] హాజరుకమ్మని వర్తకుని ఆజ్ఞాపించాడతను. రైతువర్కర్లు జరిగినదంతా వివరించి స్టేటుమెంటుఇచ్చారు. రైతులకు వ్యవసాయపనులకు ఎంతోఇబ్బంది కలిగిస్తున్న ఈ దొంగ వ్యాపారులపై అధికారులు తీవ్రచర్యలు తీసుకోవాలి.

ప్రజలకు సైనికులు దూరంకాదు

— కోగంటి గోపాలకృష్ణయ్య

భువనగిరి ఆంధ్రమహాసభను దర్శించుకొని హైదరాబాదుకు ప్రయాణం కట్టాం. రైల్లో ప్రజలు, మిలిటరీ, క్రిక్కిరిసి చీమదూరడానికి కూడా సందులేకుండా ఉంది. ఒక పెట్టెలోనుంచి మా కాహ్వానం వచ్చేసరికి మా ఆనందానికి మేర లేకపోయింది. ఆపెట్టెలోనున్న 31 మంది సైనికులు సికింద్రాబాదుకు, శిక్షణకై పోతున్నారు. నాకు వారికి సంభాషణ ప్రారంభం కావడం, భువనగిరి ఆంధ్ర మహాసభ గురించి చర్చజరగడం, బెంగాల్ కరువుసమస్య యందు, దేశరక్షణ యందు వారు శ్రద్ధచూపడం జరిగింది. ఆంధ్రమహాసభను గురించి సవిస్తరంగా చెప్పాను. ఒక హిందూ, ఒక మహమ్మదీయ సైనికుడు 'కదనభూమి కేగుదాం' అని పాట మొదలెట్టారు. మా ఆశ్చర్యానికి; ఆనందానికి అంతులేకపోయింది. పై పాట ముగించి గెరిల్లాపాట మొదలెట్టారు. ఆపైన ఫాసిస్టు వ్యతిరేక గీతాలు పాడారు. పెట్టెలోనున్న వారందరూ పాటల్లో పాల్గొని భజనగా మార్చారు.

ప్రజానీకానికి, సైనికులకూ ఉండే పొత్తును గురించి పాటపాడగా తమకు ఇంటివద్దనున్న స్త్రీ శిశువులకు రైతులు, కూలీలే మద్దత్తు అని గుర్తించారు. పాటలమూలంగాను, సంభాషణల ఫలితంగాను సైనికులలో ఉత్సాహం కలిగి, రైతుకూలీ పాటల పుస్తకాలు 4 కొన్నారు; బెంగాల్ కరువునిధికి రు 1-15-0 చందా యిచ్చారు. ఆ సైనికుల అధిపతి తానుకొన్న పాటలపుస్తకం, తమకోసం పని చేసే కమ్యూనిస్టుపార్టీ నిధికి యివ్వవలసిందని తన సంతకంచేసి యిచ్చాడు. కొందరు "ప్రజాశక్తి" తెప్పించుకుంటామని వాగ్దానం చేశారు. బెంగాల్ కరువు, జపాను దండయాత్ర సైనికులను కదల్చాయనడానికి, ప్రజానీకానికి, సైనికులకుగల అన్యోన్యతకు ఈ ఉదంతం ఒక నిదర్శనం.

(మొదటిపేజీ తరువాయి)

వైటుప్లాను ప్రకారం ప్రతిదేశం తనవద్దనున్న నిల్వలనుబట్టి సుస్థిరతయేర్పరుచుకోవచ్చు. అందుకొరకు అన్నిదేశాలు తమకున్న ధనాన్నిబట్టి కేంద్రనిధిని యేర్పరచాలి. అది బంగారంలో ఉండాలి. చలామణికిగాని, మార్పిడి (Currency) విషయాలకుగాని, సంబంధించిన హక్కులను అన్నిదేశాలు కేంద్రనిధికమిటీకివ్వాలి. నిల్వలో ఉన్నదేశం తన ఋణమునివద్దనుండి చలామణి-మార్పిడి చేసుకోవలసిందేగాని, అంతుపొంతులేకుండా సరుకులు దింపుకోడానికి, చలామణి మార్పిడిని మించి సరుకులు దింపడానికి వీలులేదు. ప్రపంచంలోని బంగారం 4వ వంతు నిల్వగలిగిన అమెరికా తన స్వార్థానికి ఎత్తులు కొన్ని వేసినా, ప్రతిదేశపు ఆర్థిక, ద్రవ్యహామీనిబట్టి ఆదేశపు వ్యవహారం జరగడం జే. టి. షా అన్నట్లు మంచిదికదూ!

ఈ రెండువిధానాల సమపరించి అమెరికాలో జరిగే ద్రవ్యమహాసభ నిర్ణయించనున్నది. కీన్సువిధానమే అంగీకరిస్తారా-ఇప్పుడు అప్పుపడి, నలిగియున్న ఇంగ్లాండు, వస్తువులను తయారుచేసి ఉత్పత్తిచేసిన ప్రజలకు కాగితాలు అందించి పెట్టుబడిపెట్టిన దేశాలకిచ్చి అప్పుక్రిందచెల్లువేసుకోవాలి. లేక వైటుప్లాను అంగీకరిస్తారా-ఇండియాలోని పరిశ్రమలన్నింటినీ మూలపెట్టగలిగిన విధంగా ఇంగ్లాండునుండి సరుకులుదింపి ముంచివేయ [illegible] తావికి వీలులేదు. పైపెచ్చు ప్రపంచ ద్రవ్య ప్రమాణం-మార్పిడి నిర్ణయం అవుతుంది. ఏరోకారోకి ఇంగ్లాండు ఆర్థికలొసుగులను పరిచేసుకొనే పద్ధతిల్లో ఇండియా చలామణిని మార్పిడిని తీకమకలు చేస్తుంటే అవకాశం పోతుంది. ఈనాటిమార్పిడిఅస్థిరత పోతుంది. [illegible] స్టర్లింగ్లు [illegible] చెప్ప [illegible] లేముగాని రూపాయి మార్పిడి [illegible] నిర్ణయం అయిపోవచ్చు [illegible] అంతేకాకుండా [illegible] అమెరికాకు యింగ్లాండు అప్పుకవ్వులు క్రింద [illegible] చెల్లించవలసిన [illegible] ఇండియాకు [illegible] చెల్లించవలసిన స్టర్లింగ్ నిలువను [illegible] (అమెరికాకే) యుద్ధానంతరం చెల్లించివేస్తే [illegible] ఇండియాకు [illegible] [illegible]

రంకోరుతున్నారు. అమెరికాకు తవలాభంఉంది కనుక ఇండియాకోరికను బలపర్చితీరుతుంది. కనుక ఏవిధంగా చూచుకున్నా ఇండియా పేరనిల్వఉన్న ఈ స్టర్లింగులు ఇంగ్లాండు పెట్టుబడిదారులకు కంటకప్రాయంగా కప్పిస్తున్నవి. అందుకని వీటిని, యుద్ధభారాన్ని సమంగా వహించవలెననే సాకుతో రద్దు చేయవలెనని, కరుడుకట్టిన సామ్రాజ్యవాదులూ, యుద్ధానంతరం భారీపనిముట్లనిస్తామని ముందాలోచన కలిగిన సామ్రాజ్యవాదులూ ఆలోచనలు చేస్తున్నారు.

ఇండియా ఆర్థికవేత్తలు, ఈ ద్రవ్యమహాసభ నిర్ణయాలు తేలితే తమపని సాగించుకుందామని; తమప్లాను జయప్రదంగా అమలు జరుగవలెనంటే అవసరమైన జాతీయప్రభుత్వం నిర్మాణం కావడానికి వీలుంటే చూద్దామని; రెండువైపుల ఆలోచనలు చేస్తున్నారు. కీన్సు ఇండియా - ఇంగ్లాండ్ ప్రభుత్వాలు ఒడంబడికపు సరాలోచన చేయకపోవడం అన్యాయం అంటున్నాడు. 1944 బడ్జటుప్రవేశపెడుతూ ఇండియా ఆర్థిక సభ్యుడు సర్ జర్మి రైస్మెన్, సౌత్ ఈస్టు ఏషియాటిక్ కమాండు యేర్పడినప్పటికి, ఇండియా ఇంగ్లండులు చేసికొనిన యుద్ధవ్యయపుటొడంబడిక మార్చవలసినపనిలేదని ఇండియా ఆర్థికవేత్తలకు ఉత్సాహాన్ని కల్గించాడు. తామకూడా అమెరికాసభకు వెళ్ళనున్నాడు. అమెరికాసభలో ఇండియా ప్రభుత్వం ప్రజాప్రతినిధుల అంగీకారంలేకుండా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు ఇండియా ఆర్థికవేత్తలు ఎదురుతిరగకుండా చేసుకొ [illegible] ద్రవ్యమహాసభ దగ్గరపడ్డకొద్ది ఇంగ్లాండులో భయంపుట్టిస్తుంది. ఆర్థిక [illegible] వాదులు తారుమారవుతున్నారు. ఏకపక్షము [illegible] ఈ ఒడంబడికను దుమ్మెత్తిపోస్తున్నది [illegible] బిర్లాప్లాను గ్రంథకర్తలలో నొకరగు సర్ [illegible] పురుషోత్తమదాసుఠాకూరుదాసుగారు అన్నట్లు [illegible] ఇండియా, ఇంగ్లండుల ఒడంబడిక [illegible] చేసుకొనడం శ్రేయస్కరం [illegible] స్టర్లింగులవిలువను [illegible] [illegible]

బెంగాల్ కరువునిధి వసూళ్లు

16-6-44 తేదీ సాయంకాలం 4 గురు మహిళాసంఘసభ్యులు, సుమారు 30 మంది బాలసంఘసభ్యులు, బెజవాడ కొత్తపేటలో యింటింటికి తిరిగి కరువుపాటలు పాడుతూ, బెంగాలునిధి వసూలు చేశారు. బాలసంఘ సభ్యుల తలిదండ్రులు, తమ బిడ్డలను ఉత్సాహంగా పంపారు. వీరంతా 25 యిండ్లు తిరిగి 13 శేర్ల బియ్యం, రు. 5-0-7లు రొఖ్ఖం, 4 గుడ్డలు వసూలుచేశారు. ఈ కరువునిధి వసూలు చేయడాని కని పట్టుదలతో 10 రో జుల్లో, కోలాటం, పాటలు నేర్చుకున్నారు. మహిళాసంఘంవారు శిక్షణనిచ్చారు.

ప్రజారక్షణదళ సభ్యులసాహసం

11-6-44 తేదీన కాకినాడవంతెనమీదనుండి సుమారు 25 సంగల యువకుడు కాలుజారి కాలువలో పడిపోయెను. అదే సమయంలో వంతెనమీదనుంచి పోతున్న కాకినాడ కార్ఖానా పనివారల సంఘసభ్యుడు, ప్రజారక్షణదళ వాలంటీరు అయిన చింతా సత్తిరాజూ, మరొకరూ కాలువలోనికి దుమికి, రెండుపర్యాయములు మునిగిపోయిన ఆ వ్యక్తిని పట్టుకుని రెండు ఫర్లాంగులవరకు యీది - ఒడ్డుకు తెచ్చి రక్షించారు. ప్రజారక్షణదళ సభ్యులు ఎలాంటి ప్రమాదస్థితిలో నయినా ప్రజలకు సేవచేస్తారన దానికి ఇది నిదర్శనం.

బాలసంఘ సభ్యునకు జోహార్లు

బాలసంఘసభ్యుడు, 2వ తరగతి విద్యార్థి, గుణవంతుడైన జూలూరు కనక జనార్దనరావు (మైలవరం) 10 రోజులుగా కాలిమడిమవద్ద కురుపుచే బాధపడి 28-5-44 మధ్యాహ్నం మరణించాడన్న వార్త తోటి బాలసంఘసభ్యులనుదుఃఖంలోముంచింది. చనిపోయినబాలుడు ప్రతిరోజు విధిగాబడికెళ్లేవాడు; ప్రతిబాలసంఘ సమావేశానికి హాజరై, బాలసంఘ నిబంధనలు పాటించేవాడు. వయస్సు 8 సంవత్సరాలు. దుఃఖభారంతో కుంగుతున్న ఆతని తలిదండ్రులకు తోటిబాలసంఘసభ్యులందరూ సానుభూతి తెలుపుతున్నారు. ఆ బాలుని కివే జోహారులు. ఆతనితలిదండ్రులకు మా సానుభూతి తెలియజేస్తున్నాం.

చూడాలెనని, భారత ప్రజలను హెచ్చరిస్తున్నది.

జీవనప్రమాణం హెచ్చించాలి

అనేక కష్టాలతో సంపాదించిన ఈ ఆస్తి భారత దేశోద్ధరణ కుపయోగపడవలసిందే. భారతదేశం బాగుపడవలెనంటే ప్రజాసామాన్యపు జీవనప్రమాణం అభివృద్ధికావలె. జీవనప్రమాణం పెంపొందాలెనంటె ఆధునిక పద్ధతులపై పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి కావలె: పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధికావలెనంటె ప్రజల నిత్యజీవితావసర వస్తువులను సమృద్ధిగా తయారుచేయగలిగే పరిశ్రమ లభివృద్ధిగావలె. ఈ పరిశ్రమ లభివృద్ధికి మిషనులు, ఫ్యాక్టరీలు భారీ పరిశ్రమలు అవసరం. భారీ పరిశ్రమలకు కావలసిన వస్తుసామాగ్రినికూడా మనదేశంలో తయారు అయ్యేటందుకు పెద్దపెద్ద ఫ్యాక్టరీలు, ఇంజన్లు చేసే పరికరాలను, భారీ వస్తుసామాగ్రిని ప్రథమంలో అభివృద్ధిపొందిన పారిశ్రామిక దేశాలనుండి తెప్పించుకోవలసివస్తుంది. మనదేశ సంపదను వెచ్చించియో-మన ముడిసరుకుల నిచ్చియో తెచ్చుకోవాలె. ఈ స్టర్లింగు నిల్వలను అందుకై ఉపయోగించుకొని దేశంలోని ముడివస్తువులన్నింటిని అవసరవాడుక వస్తువులుగా తయారు చేసుకోవాలె. ఈపరిశ్రమలను వ్యక్తుల యాజమాన్యంనుండి తొలగించి, ప్రజల పొత్తుతో సాధించిన ఈ ఉత్పత్తిసాధనాలను ప్రజల సాముదాయపు పొత్తునుచేర్చయాలె. ప్రజల జీవనప్రమాణాన్ని పెంచాలె. కర్మాగారాలలోను, పొలాలల్లోను, గనులల్లోను అధికోత్పత్తి చేయాలె.

జవహర్‌లాల్‌నెహ్రూ అధ్యక్షతన నేషనల్ ప్లానింగ్ కమిటీ సూచనలు అమలు జరిగిననాడే దేశసంపద జీవనప్రమాణం పెంపొందగలదు. ప్రజల ప్రతినిధుల ప్రభుత్వంలో ఉండేనే ప్లానింగుకమిటీ [illegible] [illegible] బిర్లాప్లానుగాని [illegible] స్టర్లింగు నిల్వలు [illegible] [illegible]

చేస్తున్న ముఠాలుకూడా లేకపోలేదు, ఇంకా ఆర్థికదాస్యంలో ఉంచవలెనని అంచనాలు వేస్తున్నారుగాని, ఈ గడబిడలలో కాస్తా వెనకడుగు వేశారు. అవకాశం చూచుకొని ముందుకు వస్తారు. ఈ విధంగా అయితే భారతపౌరుని జీవనపు ప్రమాణం ఇంకా తగ్గిపోతుంది. భారత సంపద ఇంకాంతగ్గుతుంది.

జాతీయైక్యత అవసరం

ఇప్పటికే దేశం కరువులతో, కాటకాలతో, రోగాలతో నలిగిపోతున్నది. భారత ఆర్థికవేత్తలు గాంధిజీ విడుదలకాగానే కలిసికొన్నారు. ఆర్థిక ప్రమాదాన్ని వివరించారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ఇండియా రాజకీయ ప్రతిష్టంభన పరిష్కరించవలెనని కాంగ్రెసు వర్కింగుకమిటీసభ్యులను విడుదల చేయండని కోరడం మంచిదే. ఆర్థికవేత్తలను బుజ్జగిస్తున్న వేవెలును సంప్రదించినంతనే ఇది పరిష్కారమవుతుందని గాంధీజీని వేవెలును కలుసుకోమనడం వెర్రితనం. భారతదేశంలోనున్న జాతీయవ్యాపారులకు తోడుగనున్న ముస్లిం వ్యాపారులను కూడా గుర్తుంచుకోవలెను. దేశంలో ఆర్థికసంక్షోభం భరించలేక ప్రజాసామాన్యమంతా గాంధీజీ జిన్నాజీలు వెంటనే కలిసి భారతసమస్య పరిష్కరించి, జాతీయప్రభుత్వాన్ని ఏర్పరచమని కోరుతున్నారు. దేశంలోని ఆర్థికవేత్తలంతా రాజకీయ ప్రతిష్టంభన తొలగనిది ఆర్థిక పరిష్కారం జరగనేరదని గ్రహించారు.

నేడు భారతదేశక్షేమం కోరేవారెవరూ వైస్రాయి ఏదోచేస్తాడని ఎదురుచూస్తూ కూర్చోరాదు. ముస్లింజాతుల వ్యయంనిర్ణయహక్కును గుర్తించాలి. గాంధీజీ జిన్నాజీకలిసి హిందూ ముస్లిం ఐకమత్యాన్ని నిర్మించాలి. [illegible] దేశాన్ని జపాన్ శత్రువులదాడినుండి రక్షించ [illegible] ప్రజలను కరువునుండి కాపాడ [illegible] జాతీయ ప్రభుత్వాన్ని సాధించ [illegible] [illegible]

చెర్బోర్గు ద్వీపకల్పం, ఇతర జర్మను సైన్యాలతో సంబంధంలేకుండా వేరుచేయ బడింది. దీని ఫలితంగా 30 వేల జర్మను సైన్యాలు చుట్టుముట్టబడ్డాయి. చెర్బోర్గుకోసం ప్రచండయుద్ధం ప్రారంభమయింది. చెర్బోర్గులో మిత్రసేనలు ప్రవేశించాయి. అది మిత్రసేనల వశమయిందని జర్మన్లు ప్రకటించారు. ఇది ఇంకా ధృవపడలేదు.

చెర్బోర్గును పట్టుకుంటే, ఫ్రాన్సుపై దండయాత్ర చేసిన సేనలకు సప్లయిలు సురక్షితంగా అందుతాయి. అందుచే చెర్బోర్గురేవు నాక్రమించడం అత్యవసరం. చెర్బోర్గు మిత్రసేనల వశంకాగానే, యుద్ధం మరింత చురుకుగా సాగుతుంది. అప్పుడే దండయాత్రలో రెండవ ఘట్టం ప్రారంభం కాబోతూందని జర్మనీ ఆందోళన పడుతోంది.

ప్రస్తుత యుద్ధగమనం బాగానే సాగుతోందని అభిప్రాయపడుతూ చర్చిల్ ఇలా అన్నాడు: "ఈ వేసవిలోనే సంపూర్ణ విజయం లభించుతుంది. కొద్దినెలలలో జరుగబోయే ఘటనల ఫలితంగా, జర్మన్లు మనపై రుద్దిన యాతద్దినంనుండితప్పించుకొంటాం.... టెహరాన్‌లోని నిర్ణయాలింకా పూర్తిగా అమలులోకి రాలేదు. నెమ్మదిగా అవి అమలులోకి వస్తాయి." దీని అర్థం ఫ్రాన్సులో ఇంకా కొన్నిచోట్ల కొత్త దండయాత్రలు ప్రారంభం కావచ్చు. తూర్పు దక్షిణ దిశల నుండి యూరప్‌గడ్డపైకి యుద్ధాలు చెలరేగవచ్చు.

జర్మన్ల రహస్య ఆయుధం

నాజీలు ఏరంగంలోకూడా విజయాలను సాధించలేక పోతున్నారు. నిస్పృహతో, ఆఖరిఎత్తుగా, తమ రహస్య ఆయుధాలను ప్రయోగించుతున్నారు. రాకెట్‌లను(సారధిలేని బాంబు విమానాలు) దక్షిణ ఇంగ్లండులో ప్రయోగించారు. బ్రిటిషు ప్రజల మనో నిబ్బరం చెడగొట్టాలని నాజీలఆశయం. కాని ఈఆశయం ఫలించడంలేదు. పైగా ఈ బాంబులు మిలటరీ స్థావరాలకు ఎట్టి నష్టాన్ని కల్గించలేవు. దీనికి ప్రతిచర్యలను మిత్రసైనికులు కనిపెడుతున్నారు. ఈ విమానాలను ఎక్కడనుండి వదలుతున్నారో ఆస్థానాలను బాంబుల వర్షంతో సర్వనాశనం చేస్తున్నారు.

ఫ్రెంచి ప్రతిఘటన

ఫ్రాన్సులో మిలిటరీవ్యవహారాలిలా ఉన్నాయి కాని, డిగాల్ ఫ్రెంచి స్వతంత్ర కమిటీని గుర్తించుటలో బ్రిటన్-అమెరికాలు ఇంకా మొండితనాన్నే సూచించుతున్నాయి. "ఏకనమిస్టు" వంటి అభివృద్ధి నిరోధకపత్రికలు వాటిని సమర్థించినా, ప్రజాభిప్రాయంఅంతా ఫ్రెంచి స్వతంత్రకమిటీపైపేవుంది. "డైలీ టెలిగ్రాఫ్"వంటి కన్సర్వేటివ్‌పత్రిక మొదలుకొని "టైమ్సు," "మాంచెస్టర్‌గార్డియన్" పత్రికలవరకు, ఈవిషయంలో ఆంగ్లో-అమెరికన్‌పై ఖండించాయి. చర్చిల్ మొండివాదులను లెక్కచేయకుండా, నిరుత్సాహపడకుండా, ఫ్రెంచిస్వాతంత్ర్యయోధులు జర్మను సేనలను చాటుమాటున ఎదిరించి, నానాహింసలు పెడుతున్నారు. స్విట్జర్లండు సరిహద్దులోను, స్పెయిన్ సరిహద్దులోను ఫ్రెంచి గెరిల్లాలు కొన్నిజిల్లాలక్కు జిల్లాలనే వశ [illegible]

★ యుద్ధ సమీక్ష

సోవియట్ సేనలు వేసవిదాడి ప్రారంభించాయి

— తుమ్మల వెంకటరామయ్య

పరచుకొన్నట్లు జినీవానుండి ఒకవార్త తెలియజేస్తోంది. ముఖ్యంగా రైలుమార్గాల తెగగొట్టి, నాజీసేనల రాకపోకలకిబ్బందులు కలుగజేస్తున్నారు. నార్మండీకి వెళ్లతున్న జర్మనుదళం ఒకటి రెండురోజులు ఆలస్యంగా చేరుకోవలసివచ్చింది. నాజీలకు, మిత్రసైన్యాలకు కూడ ఈ ప్రతిఘటనా ఉద్యమం ఆశ్చర్యం కల్గించుతోందట!

ఫ్రాన్సులో మిలిటరీ పరిపాలనను నెల్కొల్పి డిగల్ ప్రభుత్వాన్ని గుర్తించరాదనే ముతా యెత్తులను ఫ్రెంచిప్రజల తిరుగుబాటే కూల్చివేయగలదు. స్వతంత్ర ఫ్రెంచి కమిటీ తరఫున ఫ్రాంకోయా బిల్లో అన్నట్లు, "ఫ్రాన్సులో దేశవ్యాపితమైన తిరుగుబాటు ప్రారంభమయింది. దానిని ఎవరూ ఆపలేరు; శతృవూ ఆపలేడు; శతృవు క్రింది తొత్తులూ ఆపలేరు; విచీ ప్రభుత్వమూ ఆపలేదు; తొందరపడవద్దని హెచ్చరించేవారుఆపలేరు."

సోవియట్ అఖండవిజయాలు

తూర్పురంగంలో సోవియటు ఈవారం అఖండవిజయాలు సాధించింది. ఫిన్లండులో విపూరి (వీబోర్గు) వశమయింది. యూరప్‌లో కెరిలియన్ భూసంధిలోని మూడు దుర్గ శ్రేణులను సోవియటు సేనలు 10 రోజులలోనే ఛేదించాయి. పాత, కొత్త మానర్‌హీంశ్రేణులనునాశనం చేశాయి. యూరప్‌లోకల్లా శ్రేష్ఠమైనఈశ్రేణులను ఇంత త్వరలో ఛేదించిన సేనాని గొవరావ్‌కు మార్షల్‌బిరుదు లభించిందంటే ఆశ్చర్యమేముంది? విపూరి వశమవడం వల్ల, ఫిన్లండు రాజధాని నగరమగు హెల్సింకీపై దాడి సులభమవుతుంది. ఇంతేగాక ఫిన్లండు అఖాతంలో సోవియటునౌకల స్వేచ్ఛా విహారానికి వీలుపడింది. బాల్టిక్ దేశాలను కూడా త్వరలో విముక్తి చేయడానికి ఈవిజయం సహాయపడుతుంది. విపూరికి ఆగ్నేయంగా ఉన్న కోయిస్టో రేవుకూడ సోవియటుకు వశమయింది.

ఇంతేగాక ఒనేగాసరస్సుకు ఉత్తరంనుండి కూడ మరొక దండయాత్రను సోవియటు సేనలుప్రారంభించాయి. స్విర్‌నదినిదాటాయి. పారిపోతున్న ఫిన్నిష్ సేనలు అడవులను తగలెడుతూ పోతున్నారు.

ఫిన్లండు స్వాతంత్ర్యం ప్రసాదించిన సోవియట్ యూనియన్ ప్రజలపైననే కత్తిగట్టి, తిన్న ఇంటికి వాసాలు లెక్కపెట్టే ఫిన్నిష్‌పరిపాలకవర్గానికి తుదిమదియలు సమీపించాయి. హిట్లరుచేతి కీలుబొమ్మలై ఇన్నాళ్లు సాగించుతూ వచ్చిన దురంతాలకు, లెనిన్‌గ్రాడ్‌ను చుట్టుముట్టి బాంబులు, ఫిరంగులు ప్రయోగించి, హత్యలుగావించిన ఫిన్నిష్ కిరాతకులపై పగసాధించబడుతూంది. ఉత్తరాన పెట్సామో లో తిష్ఠవేసుకొన్న జర్మను సేనలకు ఉద్వాసన చెప్పే ఘడియలుకూడ ఎంతోదూరానలేవు.

తెల్లరష్యాలో సోవియటుసేనలు మరొక కొత్తదండయాత్రను ప్రారంభించాయి. విటబెస్క్‌కు వాయువ్య-ఆగ్నేయ దిశల రెండిటినుండి ఈదాడి ప్రారంభమయింది. విటబెస్కు వీధులలో సోవియటుసేనలు చొరబడ్డాయనీ, 5 జర్మనుడివిజన్లు అంతమయేస్థితికి వచ్చాయనీ ఆఖరివార్త. మరొకప్రక్క ఓర్షాను సమీపించుతున్న సోవియటుసేనలు దానికి 10 మైళ్ళలోకివచ్చాయి. ఇంకోచోట, మొగిలావ్‌కు 75 మైళ్లలోనున్నరోగచెవ్‌వద్దఇంకొక దండయాత్ర ప్రారంభమయింది. ఈ విధంగా తూర్పుదిశలో కూడ హిట్లరుకు చావుదెబ్బలు తగులుతున్నాయి. ఈ దిశలో మున్ముందు అనేక హఠాత్తుదాడులకు హిట్లరు కాచుకోవలసివస్తుందనడానికి సందేహంలేదు.

ఇలా అన్నిరంగాలలో దెబ్బలింటున్న నాజీలకు గుండెదడ హెచ్చింది. జనరల్ డట్‌మర్ ఇలా అన్నాడు: "మనం దాదాపు ఓడిపోయే స్థితికివచ్చాం. మనకు తగిలిన దెబ్బలను తక్కువఅంచనా వేయరాదు." డట్‌మర్ కోర్కెను సోవియటు సైన్యాలు చెల్లించాయి. తూర్పున కొత్తయుద్ధాలు ప్రారంభమయాయి.

యుగోస్లావియా ఐక్యత

యుగోస్లావియా రాజు పీటర్, ద్రోహి మిహిలోవిచ్‌ని నపోర్టుచేసిన పూర్వపు మంత్రివర్గాన్ని రద్దుచేశాడు. క్రోషియాకు పూర్వం గవర్నరుగానుండిన డాక్టర్‌సుబాసిక్‌ను మంత్రివర్గం ఏర్పచమన్నాడు. సుబాసిక్, పూర్వపుమంత్రివర్గంలో వారినెవరినీ చేర్చుకోనన్నాడు. అలా చేర్చికొంటే ఐక్యత అసాధ్యంఅనితనికితెలుసు. సుబాసిక్ స్వయంగా టిటోవద్దకువెళ్ళి సంప్రదించాడు. టిటోతోను, యుగోస్లావ్ స్వతంత్రకమిటీయొక్క ఇతర నాయకులతోను; చర్చించిన ఫలితంగా ఒక ఒడంబడికకుదిరింది. ఆ ఒడంబడిక వివరాలింకా తెలియలేదు. కాని ఈ ఒడంబడిక ఫలితంగా మిత్రరాజ్య ప్రజలతో యుగోస్లావ్ దేశభక్తుల మైత్రి హెచ్చుతుంది. త్వరలోనే యుగోస్లావ్‌కు విముక్తిజరగడానికిఅవకాశం ఏర్పడుతుంది.

అస్సాం బర్మారంగంలో

కొహిమా - ఇంఫాల్ రోడ్డుపైనున్న శతృవుల ముఖ్యస్థానాలను వరుసవరుసగా మన సేనలు ఆక్రమించాయి. జపాను సేనలను తరిమివేశాయి. విస్మేమ్మా మాల్‌సాంగ్ కాంగ్‌లాంటి కంటకమైన స్థావరాలుకూడా మనవాళ్ల వశమయ్యాయి. ఇప్పుడు దిమాపూర్‌నుండి ఇంఫాల్‌కు రోడ్డు రవాణా తిరిగి ప్రారంభమయింది. ఇంఫాల్‌కు విమానాలద్వారానే సప్లయ్ చేయవలసిన అవసరం ఇకలేదు.

ఇంతమాత్రాన ఇంఫాల్‌కు ప్రమాదం లేకపోలేదు. ఇంకా ఇంఫాల్‌కు ఈశాన్యంగా ఉఖ్రుల్‌రోడ్డుమీద 18 మైళ్ళలో జపాను సైన్యాలున్నాయి; దక్షిణాన టిడ్డిమ్‌రోడ్డుమీద 20 మైళ్ళలో ఉన్నాయి; పాలెల్‌కు దక్షిణంగా టామూరోడ్డుమీదకూడా వున్నాయి. దిమాపూర్ - ఇంఫాల్ రోడ్డున మిత్రసేనలకు అదనపు సహాయం రాగానే, ఈప్రమాదాన్ని కూడ తొలగించడానికి ప్రయత్నిస్తాయి.

అస్సాంరైల్వేకు ప్రమాదం తప్పటం మూలాన జనరల్ స్టిల్‌వెల్ సేనలకు సప్లయిలు తెగగొట్టబడతాయనే భయం కూడ పోయింది. ఉత్తరబర్మాలో కామయింగ్ మిత్రసేనలకు వశమయింది. మొగాంగ్ చుట్టుముట్టడింపబడింది. మొగాంగ్‌లో మిత్రసేనలు ప్రవేశించాయని ఆఖరివార్త. మిచీనాలోకూడ జపాన్ సేనలుఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. భామోకువెళ్లే రోడ్డును చిండిట్ సైన్యాలు తెగగొట్టాయి. ఐరావతినదిమీదుగా తప్పించుకోడం జపాను సేనలకు ప్రమాదకరంకూడా. మిచీనా త్వరలోనే మన సేనలకు వశంకాకతప్పదు.

మిచీనాకు ప్రమాదం హెచ్చినకొద్దీ, సాల్వీన్‌రంగంలోని చైనాసేనలను స్టిల్‌వెల్‌తో కలవకుండా చేయాలని జపాను ప్రయత్నించుతోంది. బర్మారోడ్డులోనిలింగ్‌లింగ్‌ను చైనాపట్టుకొంటే, దానిని తిరిగి ఆక్రమించింది.

★ ★

సవరణలు

పాఠకులు గత సంచికలో యీ క్రింది సవరణలు చేసుకోవాలి.

1. నాలుగవపేజీలో నెల్లూరు ప్రెస్ యజమానులు కార్మికులకిచ్చే అధికధరలు అలవెన్సు "రు. 30. మొదలు రు. 5 వరకు" కాదు "రు. 3. మొదలు రు. 5 వరకు."

2. 5వ పేజీలో మొదటికాలం రెండవ పేజీలో "ఈ ధరసుంచి వర్తకులు మూడరెట్లు లాభం వేసుకొని అమ్మాలి" అనివుంది "మూడురెట్లు" అనుటకు బదులు "100కి 20 చొప్పున" అనివుండాలి.

3. 8వ పేజీలో చిత్తూరుజిల్లాకు సంబంధించినవార్తలో "5 యకరాలకుపైన సాగుచేసిన వారిదగ్గరనుండి మొత్తం ఉత్పత్తిలో సగం కొంటారు." అనివుంది. "5 యకరాలకుపైన పరిసాగు" అని ఉండాలి.

4. 8వ పేజీలోనే కృష్ణాజిల్లా కలెక్టరు నిర్ణయించిన ఉప్పుడుబియ్యంధర (అక్కుళ్లకు సుమ కొనామణి) శేరు 0-9-10 లకు బదులు 0-9-10 అని తప్పుపడింది.

5. రెండవపేజీలో "ఫిన్లండ్" అనే శీర్షికకింద జనరల్ గొవరావ్ నాయకత్వాన ఫిన్నిష్‌సేనలు అని వుంది. "సోవియట్ సేనలు" అని వుండాలి.

6. 12వ పేజీలో మార్షల్ [illegible] జనరల్ చియాంగ్ [illegible] చియాంగ్‌కోసం [illegible] దిన సేనాపతులలో ఒకడు.

లక్నో రైల్వే వర్కుషాపులో

కార్మికుల విజయం

లక్నో రైల్వేవర్కుషాపులలో సుమారు 8 వేల మంది పనిచేస్తున్నారు. ఇది ఇ. ఐ. రైల్వేలోనిది.

జూన్ 1వ తేదీన లోకో వర్కుషాపులో సమ్మె ప్రారంభమయింది. సమ్మెకు కారణాలు :

1. చౌకడిపోలలో సప్లయి పద్ధతులందు మార్పు—రైల్వే కార్మికులకు కుటుంబంలోని సభ్యులందరికి చౌకడిపోలలో వస్తువులు సప్లయిచేస్తూవుండేవారు. కాని ఇప్పటిమార్పు ప్రకారం కుటుంబంలోని సభ్యులందరికి వస్తువులు సప్లయిచేయరు. ఉదాహరణకు తండ్రి జీవించివుంటే, అతను కార్మికుడైనకొడుకుపై ఆధారపడినమూ, పడనప్పుడే లెక్కకడతారు. తల్లిదండ్రులకు, సోదరీసోదరులకు చౌకడిపోలలో సప్లయి చెయ్యరు. వర్కర్సులో చాలమందిని సమిష్టికుటుంబాలు. తల్లిదండ్రులను పోషించే బాధ్యత వీరిమీదే వుంటుంది. అందువల్ల పాతపద్ధతి ప్రకారం కుటుంబానికంతా చౌకడిపోలలో సప్లయిచెయ్యాలని వర్కర్సు కోరారు.

2. కార్మికుల జీతాలు పెంచాలి.

3. కరువుభత్యం ధరలు పెరుగుదలను బట్టి యివ్వాలి.

4. పనిచేసే గంటలు తగ్గించాలి.

కార్మికులు ఈకోర్కెలను కోరారు. కాని, రైల్వే అధికారులు కార్మికులను తృప్తిపరచడానికిపూనుకోలేదు. అత్యవసరమైన కోర్కెలనైనా అధికారులు పరిష్కరించకపోయే టప్పటికి కార్మికులు సహించలేకపోయారు. లోకోవర్కుషాపులో సమ్మెచేశారు. తరువాత కారేజి వాగన్ వర్కుషాపులలోను, క్రాసింగు ప్రెస్, స్టోర్సులలో సమ్మె ప్రారంభమయింది. మొదటి 8 రోజులవరకు అధికారులు సంప్రదింపులు సాగించారు. కాని కార్మికులను తృప్తిపరచి వుత్పత్తిని సాగించుదామనే ఉద్దేశమే అధికారులకులేదు.

7వ తేదీన అధికారులు తాకీదుచేసి, పనిచేయుటకు సిద్ధంగావున్నవారినికూడ బయటకు పంపారు. వుత్పత్తి పూర్తిగా నిలచిపోయింది. అధికారుల ప్రవర్తన శృతిమించిపోయింది. కార్మికులలో దేశభక్తిని పురికొల్పి, వుత్పత్తిని అధికంచేయుటకు మారు వారి ఐకమత్యాన్ని భగ్నంచేయుటకు నిర్బంధ విధానం సాగించారు. ఊరేగింపులు, సభలు, నిషేధించబడ్డాయి.

వర్కుషాపులలో పనిచేస్తున్న 8 వేల మందిని బయటికి నెట్టివేశారు. షాపులు తెరవాలినిందని యూనియన్ ప్రతినిధులు అధికారులను కోరారు. కనీసం 1500 మంది అయినా పనిలోనికి వస్తారని యూనియన్ హామీ ఇస్తేనేగాని తెరవమని అధికారులన్నారు. యూనియన్ ప్రతినిధులు వర్కర్సు దగ్గరకువెళ్ళి అందరూ ముందు పనిలోకి వెళ్లాలని చెప్పారు. కాని కాయజమానుల ప్రవర్తనవల్ల కార్మికులు రెచ్చిపోయి తమ కోర్కెలుముందు నెరవేర్చాలని పట్టుపట్టారు.

ఎంతోప్రయత్నంమీద 13వ తేదీన యజమానులకు కార్మికులకు మధ్య ఒడంబడికకుదిరింది. కార్మికులకు చౌకడిపోలో సప్లయిచేయు పద్ధతి మారుస్తామని, జీతాల విషయంలో సానుభూతితో విచారించుటకు, రైల్వేబోర్డుకు పరిస్థితులన్నిటిని తెలుపుతామని అధికారులు అంగీకరించారు.

తిరిగి వర్కుషాపులలో పని ప్రారంభమయింది. రైల్వే అధికారులు ప్రస్తుత పరిస్థితులను గుర్తించి కార్మికులపట్ల తమ దృక్పథాన్ని మార్చుకొని వారిని రెచ్చకొట్టకుండా వుంటేనేగాని వుత్పత్తి అభివృద్ధి కాదు. కార్మికులుకూడ దేశరక్షణ ప్రాధాన్యతను గుర్తించి, యే పరిస్థితులలోను రెచ్చిపోగూడదు. వుత్పత్తి సాగిస్తూనే వుండాలి.

గుత్తి సెక్షన్ రైల్వే కార్మికుల సమావేశం

గుత్తిసెక్షన్‌లో సుమారు 1000 మంది [illegible] చెదరగొట్టుటకు ప్రయత్నించారు [illegible]

[illegible]

★ ★ ★

[illegible]

చేనేత కార్మికుల ఇబ్బందులు

బొబ్బిలితాలూకాలో 10వేల మగ్గాలున్నాయి. వీటిమీద పనిచేయువారికి నూలు, కండ్రోలు రేటుకు దొరకడంలేదు. దొంగమార్కెట్టులో అత్యధిక ధరలకు కొనవలసివస్తున్నది. ఉత్పత్తి అవుతున్న గుడ్డకూడ విడుదల కావడంలేదు. కో-ఆపరేటివ్ సొసైటీలలో తయారగుచున్న గుడ్డకూడ అలానే వుండిపోతున్నది. మొత్తంమీద వీరికి పనులు తగ్గిపోతున్నాయి. ఈపరిస్థితులను విచారించుటకు బొబ్బిలితాలూకాకమిటీ సమావేశమై యీ క్రింది తీర్మానాలు చేసింది.

1. చేనేతసహకార సంఘాలలో ఉత్పత్తి అయినగుడ్డ నిలువవుంటున్నది. జిల్లాలో ఉన్నసహకారసంఘాలన్నీ జిల్లాచేనేతకార్మిక సహకారసంఘంగాయేర్పడాలని; అవసరమైన ప్రాంతాలకు గుడ్డసప్లయిచేయుటకు యేర్పాట్లుచేయవలెనని, రాష్ట్రసహకారసంఘాన్నికోరుతూ తీర్మానించారు.

2. కిరోసిన్ మగ్గం 1కి రెండుకాయలు చొప్పున సప్లయిచేయవలెననీ దొంగమార్కెట్ [illegible]

పాలకొల్లులో

11-6-44 వ తేదీన చేనేత పారిశ్రామిక సంఘం సమావేశమయింది. యీక్రింది తీర్మానాలు ఆమోదించబడినాయి.

1. నూలు వర్తకులు కండ్రోలురేటుకు అమ్మకుండా, అధికధరలకు దొంగమార్కెట్టులో అమ్ముచున్నారు. వీరిమీద గవర్నమెంటువారు తగుచర్య తీసుకొనవలెను.

2. నియ్యం, రేషనింగు వచ్చిన తరువాత చేనేత పారిశ్రామికులకు వడుసులకు [illegible] నిమిత్తం 10 సోనుల నూలుకు [illegible] బియ్యం యిచ్చుటకు రేషనింగు ఆఫీసరు [illegible] కాని చడుగులు చేయుటకు [illegible] 10 సోనుల [illegible] నూలుకు పావుల బియ్యం యివ్వవలెను [illegible] రేషనింగు ఆఫీసరును కోరుతూ తీర్మానించారు.

[illegible] గంగాధరం పట్టాభి సీతారామ [illegible] కార్మికులంతా అదేవిధంగా తమ కష్టాలను అధికారులకు తెలియచేసి [illegible] దేశ [illegible] తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని హెచ్చరించారు. [illegible] రక్షణయందు రైల్వేల ప్రాముఖ్యతను తెలియచేశారు. [illegible] కార్మికుల కష్టాలను తీరుస్తామని [illegible] తమ హక్కులకై పోరాడాలని హెచ్చరించారు. [illegible]

అధ్యక్షులు ఉపన్యాసం తరువాత కార్మికుల కష్టాలపట్ల సానుభూతిని వెల్లడిచేశారు. తరువాత కార్మికుల కోర్కెలను వివరించుచూ ఈ క్రింది తీర్మానాలు చేశారు. [illegible] టిక్కెట్టు కలెక్టరు [illegible] రైల్వే బోర్డు [illegible] ప్రస్తుతం వున్న జీతాలమీద 10 రూపాయిలు పెంచాలి. ఈ పెంపుదలను రైల్వే ఉద్యోగస్థులందరికి వర్తింపచేయాలని రైల్వేబోర్డును కోరారు.

గుత్తిసెక్షన్ కార్మికుల కష్టాలను [illegible] విచారణ చెయ్యాలని జనరల్ మానేజరు [illegible] కోరుతూ తీర్మానించారు. [illegible]

[illegible]

★ ★

బెంగాలునిధికి బాలసంఘ సహాయం

ప్రజాశక్తిలోని బాలసంఘవార్తలు చదివి [illegible] (కృష్ణాజిల్లా) బాలబాలికలు [illegible] 40 మంది సభ్యులు [illegible] 12 మంది దళంగా ఏర్పడి బెంగాలునిధికి [illegible] 13-8-6 వసూలుచేశారు. [illegible]

[illegible]

చిన్న కథ

ఎక్కువ పంట

●

ఆ రోజు ఆదివారం. సాయంత్రం అయిదయింది. గేటులోకివచ్చి "అడుక్కుతినే ముండాకొడుకులికి వుద్యోగా లియ్యటమే తప్పు. ఇచ్చాక నెత్తికెక్కుతారు. అధికార్ల అనే లక్ష్యమేలేదు. ఇష్టంవచ్చినట్లల్లా మాట్లాడుతారు. యూనియనట—వీళ్ళ పిండాకూడు. బంగళాచుట్టూ ఖాళీ ప్రదేశమంతా పెళ్ళగించారు. ఇంట్లోవున్న పాడావులు బర్రెలు. కాస్త పచ్చిగడ్డి దొరికే అవకాశంలేకుండా జేశారు. అధికోత్పత్తట కరువు తీర్చడానికి: కాస్త గార్డెన్ వేసుకో డానికి వీలులేదుగద! పిల్లాజెల్లా కులాసాగా తిరగడానికి వీల్లేకుండా బంగళాగేటుదాకా దున్నేసారు. ఇదంతా మీ అబ్బగాడిసొమ్మా? చూచుకోండి మీకి అవతల పారే యిస్తాను. మీ తాత అడ్డొచ్చినప్పుడు చూస్తాను—" అంటూ యిష్టమొచ్చినట్లు తిట్టి, విసుగ్గుంటూ, తనసహజ వోర్పులేని తనాన్ని వెళ్లబోస్తూ, వెళుతున్నాడు అసిస్టెంటు యింజనీయరు రామయ్యనాయుడు. అక్కడ గడ్డిగాదం పీరి పారేస్తున్న గ్యాంగ్‌పనివాళ్ళనిచూచి. తెల్లవారిలేస్తే అయనక్రింద పని చెయ్యాలి గాబట్టి ఎన్నన్నా వినీ విననట్లు వాళ్ళవని వాళ్ల చేసుకుంటున్నారు పాపం. కంపెని యిచ్చే జీతపు రాళ్ళతో పొట్టగడవని ఆ అభాగ్యులు. ఆ దారినే వెళుతుంటె యిదంతా వింతగా కనుపించింది నాకు. సహజంగా వింతగా కనబడితే తెలుసుకోవాలని బుద్ధిపుడుతుందిగ. ఆఫీసరు అవతలికెళ్ళాక, వారి దగ్గరకువెళ్ళి అసలు సంగతేమి టన్నాను. అందులో ఒకరు నావేపు తిరిగి సలామూజేసి— "ఇదంతా రైల్వే అవరణ. ఇప్పటిదాకా పూరికే వుండేది. వర్షాలు పడంగానే యిది మిక్కుటం గడ్డిగాదం మొలచేది. ఆ గడ్డిని అయన పాడావులు, బర్రెలు. మళ్ళీ దమ్మిడీగడ్డి కొనకుండానే ఇంజనీయరుగారు. పొలుపొడుగున మేపుకొనే వాడు. ఈ ఏడు దేశంలో విపరీతంగా కరువొచ్చింది. మన దేశంలో అన్నేపుల గంజిపీళ్లులేక చచ్చిపోతుండారు. మొన్నా మాయన పత్రిక చదివి, బెంగాలులో దినానికి నూరు, ఎనభై మంది యిట్లా జనం నశింపవుతుండారని చెప్పారు. ఈ కరువును పోగొట్టాలని గవర్నమెంటువారు దేశంలో ఎక్కువ పంట పండించమన్నారంట. పూళ్ళల్లో అన్నిచోట్ల బీడోళ్ల బంజర్లు, పోరంబోకులు దున్ని పంటలు పండిస్తుండా రంట. మా యూనియన్ కకరెట్రి మమ్మల్ని పిలిచి గవర్నమెంటువారు అర్డరు యిచ్చారు. మీరుగూడ రైల్వే ఖాళీ స్థలాలు దున్ని పండించుకోవచ్చు. మీ యింజనీయరు అయ్యగారి బంగళాచుట్టూ దున్ని జొన్న పెట్టుకోండి అన్నాడు. అదంతా యిసి. మా పొట్టగడుస్తదని మేమూ సాగుజేస్తామని రాసి యిచ్చి, యిదంతా దున్నాం. ఇది దున్నటంచేత ఇంజనీయరుగారి అవుకి, బర్రెకి పచ్చిగడ్డి కొమక్కోవాల్సొచ్చింది. అందుకని అయన మమ్మల్ని తిడతండాడు. అంతా మాకు కాకుండా చేస్తానంటాడు బాబు. ఇప్పటికి దున్నటానికి, గొర్రుకి, ఎదవెట్టటానికి సుమారు మూడువందల రూపాయలు ఖర్చుచేశాం. ఏదో పిల్లాజెల్లాకి సంవత్సరంలో నాలుగునెలల గ్రాసమయినా సంపాయించు కుందామని" అన్నాడు.

పిఱమేపాపం: ఎర్రటిఎండలో రక్తాన్ని చెమటగా మారు స్తారు. తింటానికి తిండి, కట్టడానికి గుడ్డ వుండదు వీళ్లకి. వీళ్ల పెద్ద పెద్ద కుటుంబాలతో, వచ్చేజీతాలుచాలక, మరి విప రీతంగా ధరలుపెరిగిన యీరోజుల్లో అవస్థపడుతు న్నారు. ఏదో ఒక్కొక్కరికి నాల్గుబస్తాల గింజలు వచ్చినా వచ్చినట్లే. వీళ్లతోటివాళ్ల కొంతమందైనా కొనకుండావుంటే దేశంలో పండిన మరికొన్ని ప్రాంతాలకు పంపవచ్చు. ఆ కాస్త విషాన్ని గుర్తించకుండ ఆ అధికారి తన అధికార, గౌర వాల్ని దుర్వినియోగం చేసుకుంటూ మాట్లాడుతున్నాడు. ఒక ప్రక్కదొక్కమాడే వారికి తెలుస్తాయిగాని, అటువంటి భోగలాలసులకేమి తెలుస్తాయి కుటుంబ కష్టాలు. పరే నా పనిమీద నేను వెళ్లిపోయాను.

మాఇంటికి యెదురుగానే రైల్వేపనివాళ్ల సంఘఆఫీసుంది అప్పుడప్పుడు ఆ ఆఫీసుకు వెళుతుండేవాణ్ణి. ఎప్పుడక్కడికి వెళ్ళినా మసిగుడ్డలవాళ్లు, చినిగిన చొక్కాలగ్యాంగ్ కూలీలు నాకు ఎక్కువగా కనిపిస్తుంటారు. ప్రతివాడు తన కష్టాలను గురించి చెప్పుకుంటూంటాడు. అక్కడున్న కార్యదర్శి కొం తమందికి సలహాలిచ్చి, మరికొంతమందికి ఏదో వ్రాసిఇచ్చి పంపుతుంటాడు. అక్కడున్న కానేపు తిరుణాలలాగ వుం టుందిలే.

మామూలుగానే ఆ మర్నాడు వుదయం కాఫీతీసుకుని అక్కడికివెళ్లి, లోపలకూర్చున్నా. నిన్నటిఆంధ్రప్రభచూస్తూ ఇంతలోకే చిన్న చిన్న అన్నపుమూటలు తీసుకొని దాదాపు ముప్పయిమంది వచ్చారు. అందులో తొమ్మిదిమంది నల్లటి మసిగుడ్డలతో వున్నారు. వారిలో ఒకడు సుమారు నలభైఏ ళ్లకుపైగానే వుంటాయి. చెప్పడం. మొదలుపెట్టాడు వాళ్ల గోదంతా. అతను చెపుతూంటేనేనూ వింటూకూర్చున్న. విన్నతనూ. తనతోటివాళ్లు. చేనుసాగుచేస్తుండగా జరిగిన దంతా పూసగుచ్చినట్లు చెప్పాడు. "ఇప్పటికి. మా కాకరిగాక సుమారు మూడువందలు ఖర్చుపడ్డాము. అక్కడ టిన్ను లైనుదగ్గర నీళ్లపంపులప్రక్కన దున్నామంట. అది గవర్న మెంటువాళ్లదంట. అందుకని మీరు పరిమిషన్ లేకుండ కవ బడ్డస్థలాలన్ని పైరు బెట్టారట. మిమ్మల్ని ప్రాసిక్యూషన్ చేయిస్తానన్నాడు మా తహశీలుదారుగారు" అని చెప్పి ఒక నోటీసుచూపి "ఈ నోటీసు మాకిచ్చాడుబాబు రెవెన్యూఇనస్ పెక్టరుగారు. మాకు ఏంచెయ్యాలో తోచటంలేదు. ఇప్పటికి మూడువందలు ఖర్చుపడ్డాం బాబు" అని దిగాలపడ్డాడు. తన బిడ్డల నోటికాడకొచ్చింది కాస్తా పాడుచేస్తారుగామోను అన్నట్టు.

పి. నాగులు

అంతాకాంతంగావిని కార్యదర్శి వాళ్లందర్ని కూర్చోమ న్నాడు - "దీన్నిగురించి మనంవిపులంగా మాట్లాడుకోవాలి. అయిదునిమిషాలలో పూర్తిఅయ్యేపని గాదు. ఈ చిన్నవిష యానికి మీరేమీభయపడవద్దు. మీరుఅంతా ఒక్కటిగా వున్నంతకాలం మీకేమీనష్టంరాదు. మనము యీ రోజు లలో ఒక్కగంట కూడ పనిఆపకూడదు. కాబట్టి మీరు వెంటనే పనిలోకివెళ్లండి. అధికార్ల అన్యాయం విషయంలో యివ్వాళసాయంత్రం రైల్వేబడిదగ్గర బహిరంగసభ. మన న్యాయమైన హక్కును ఎలా సంపాదించుకోవలసినది అక్కడ చెప్పబడుతుంది. ఈ అన్యాయం యివ్వాళ మీకు జరుగబోతున్నది. రేపు మనఅందరి కార్మికసోదరులకు జరుగుతుంది. మనంముందుగానే మేలుకోవాలి. సాయం త్రం మీటింగుకు అందర్ని హాజరుగమ్మనండి. పనికాంగానే మీరు అక్కడికి చేరండి. వెళ్ళండి" - అనిచెప్పాడు. వారు పరేఅని వెళ్ళిపోయారు. యూనియన్ అంటే కార్మికుని కున్న నమ్మకం నాకు అప్పుడు ద్యోతకమయింది. వారి కెక్కడలేని ధైర్యం వచ్చింది తమ నాయకుడిమాటలు వినగానే. ప్రాణంపోయినాసరే మనం ఒక్కటిగా ఉండాలిరా అనేపట్టుదల వారిముఖాల్లో తాండవించింది. ఏంజరుగుతుందో, వారినాయకుడు ఏంచెబుతాడో, యింకా వాళ్లపట్టుదల ఎలా వుంటుందో చూద్దామనే ఆకాంక్ష నాకు మెండయింది. శత్రు వులు దేశాన్ని కబళించ పొంచికూర్చున్న యీ సమయాన, అయువుపట్టుల్లోవుండి దేశరక్షణకు పాటుబడుతున్న కొన్ని వందలమంది కార్మికుల శక్తా! ఉద్యోగుల గుడ్డితనమా? ఏదిజయించుతుంది?

సాయంత్రం అరయింది. వందలాదిజనం ప్రోగయారు. చేతులవిండా మసి, మసిగుడ్డలు, అక్కడక్కడ కాకీహేట్లు. ఎక్కువభాగం తెల్లవెంట్రుకల బట్టతలలు. మైదానమంతా క్రిక్కిరిసి పోయింది. ఎదురుగ్గావున్న బిల్లప్రక్కన సుత్తీ కొడవలి ఎర్రజెండా రెపరెపలాడుకొంటున్నది. సభ మొదలు బెడక్కారిక. ఇంతలో ముద్దులొలికే యిద్దరు కార్మికబాలికలు, కమ్మటి కంఠాల్ని విప్పారు.

ప్రళయంబుపైనుపంగదేశమున భయమునొయినో రైతా!

....

కుక్కలొకాలదు యెంగిలాకుకై కొట్లాడగనో రైతా!!

అంటూ బెంగాలు కరువుపాట పాడ్డంమొదలుబెట్టారు. అంతా నిశ్శబ్దం. అపాటవింటూ యింత దారుణకరువా! బెంగాలులో అన్నట్టు ఒకరిముఖం ఒకరు చూచుకున్నారు.

కామ్రేడ్స్! అంటూ కార్యదర్శి తనఉపన్యాసాన్ని ప్రారంభించాడు. యుద్ధంవచ్చినతరువాత షాహుకార్ల అధిక లాభాపేక్షలవల్ల కరువులువ్యాపింపజేసినవిధానాన్ని: కరువులు వల్ల దేశంలో ప్రజలు చనిపోతున్న విషయాన్ని: యితర పెద్దపార్టీలు చేతులు ముడుచుకొని కూర్చున్నసమయాన కార్మికుల, రైతుల పార్టీఅయిన కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషిని గురించి చెప్పాడు. "గవర్నమెంటు యిచ్చిన అవ కాశాన్ని వినియోగించుకొని మనము యూనియన్ ద్వారా అర్జీపెట్టి 126 యకరాలకు పరిమిషన్ పొందాం. ఇప్పటి కప్పుడే మనము దున్నిపైరుబెట్టాం. టిన్నులైను ప్రక్కన ఆరెండు యకరాలు కూడ పోయిన పదేళ్ళనుండి బంజరుగా వున్నదాన్ని. మనం సాగుచేశాం. పరిమిషన్‌కొరకు రాసు కున్నాం కూడ. ఇంతలో అసిస్టెంటుయింజనీరుగారు చెప్పిన పితూరీలవల్ల మనకష్టఫలితాన్ని, మనబిడ్డల నోటికాడ అన్నాని తీయుడానికి స్థానికఉద్యోగితలపెట్టాడు"—"మూడు వందలు ఖర్చుపడ్డాం బాబు. అన్నేయము చేయజూతన్నాడు" అంటూలేచాడు ఒకకూలి మధ్యలో. ప్రక్కనున్న మరో గ్యాంగ్‌కూలీ అతన్ని లాగి కూర్చోబెట్టాడు. మళ్లా ప్రారంభించాడు. వుద్రేకంగా కార్యదర్శి తన వుపన్యా సాన్ని — "ఇది దేశద్రోహకార్యం. దేవుడు వరమిచ్చినా పూజారి అనుమతికి అంగలార్చాల్సి వచ్చింది. తన వక్ర బుద్ధితో మనల్ని అన్యాయము చేయజూస్తున్నాడు. మన దిన్యాయమైనకోర్కె. దేశరక్షణకార్యం. కరువునివారణపని. ఈ న్యాయమైనకోర్కెను సంపాదించుకోవాలంటె మనలో మనకు ఐకమత్యముండాలి. ఇది న్యాయము. అన్యాయము అనే విషయము తహశీలుదారుగార్కి తెలుసో. తెలియదో. కాబట్టి మనము వారిదగ్గరకువెళ్లి వారిని న్యాయమైన మన కోర్కెను తీర్చమని అడుగుదాము. లెండి" — అన్నమీదట అక్కడున్న ఆరువూదలమంది కార్మికులు రెండువరుసలుగా ఏర్పడి. "కరువునివారణకు, దేశరక్షణకు అధికపంట పండిం చాలి", "ట్రాన్సుపోర్టును వృద్ధిచెయ్యాలి", "దేశనాయకులను విడిచిపెట్టాలి," అనే నినాదాలుచేస్తూ బయలుదేరి, తహశీలు దారుగారిబంగళా చేరారు. తమ ఐకమత్యబలానికి చిహ్నంగా రెండువరుసలు చెదరకుండా నిశ్శబ్దంగా నిలుచున్నారు. వారి నాయకుడు తాహశీలుదారుగార్కి జరిగిన వుదంతాన్ని ఎరు కపరచాడు. అప్పటిదాకా యింజనీయరుగారి సంగతి ఆయన కేమితెలుసు. ఇంజనీయరు పెద్దఉద్యోగి. చదువుకున్నవాడు. అతను ఇంతనీచంగా అబద్ధమాడతాడా అనుకున్నారుపాపం! తాహశీలుదారుగారు. ఇంజనీయరుగారి సంకుచితస్వభావం. స్వార్థాపేక్ష తాహశీలుదారుగారికి తెలియదు నిజంగా. పని బడ్డప్పుడుగదా పసబయటపడేది. అంతా విన్న తాహశీలుదారుగారు కార్మికుల పట్టుదల, ఐకమత్యం, బలాన్ని గుర్తించి మారుమాట్లాడలేక ఆరెండుయకరాలకు పరిమిషన్ యిచ్చాడు. ఆవార్త వినగానే వారిముఖాలు వికసించాయి. ప్రభుత్వాధికారిని లొంగదీసిన తమ ఐకమత్యబ లానికి ఆత్మవిశ్వాసానికి వారిలోవారు సంతోషిస్తూ ఇంటిముఖం పట్టారు.

నాలుగునెలలు గడిచాయి. ఒకనాడు సాయంత్రం ఆసిసీ యల్ క్లబ్‌కు వెళ్లా, పత్రిక చూద్దామని. పత్రిక విప్పగానే కాటికాయలంత అక్షరాలతో కనుపించింది - "ఎక్కువ పంట-త్రిశంకు రైల్వేకార్మికులకృషి" అనేహెడ్డింగు, క్రింద యిలావ్రాసివుంది:

త్రిశంకు రైల్వే కార్మికులు పోరంబోకు, బంజరు కలిపి 128 యకరాలు సాగుజేసి ఎక్కువ పంట పండించారు. 20 పుట్ల జొన్నలు, 15 పుట్ల సజ్జలు అయినయి. వారి కుటుంబాలకు పంచుకున్నవిపోను మిగిలిన 10 పుట్ల జొన్నలు, 5 పుట్లసజ్జలు రైల్వే త్రగడికే యిచ్చారు. ఆదర్శప్రాయమైన వారి కృషిని అందరు పొగిడారు.

జాతీయైక్యతకు వివిధపక్ష విద్యార్థులు ఏకంకావాలి

ఈ నెల 18, 19, 20, 21 తేదీలలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థివర్కర్ల సమావేశం బెజవాడలో జరిగింది. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, విశాఖజిల్లాల విద్యార్థి నాయకులైన వి. మధుసూదనరావు, కె. వి. బసవయ్య, వి. వి. యస్. శర్మ, జె.వి.కె. వల్లభరావుగార్లు వరుసగ అధ్యక్షత వహించారు. అన్నిజిల్లాలనుండి మొత్తం 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కస్తూరిబాయిగాంధీ, విజయరాఘవాచారి, పి. సి. రే గార్ల మరణాలకు సంతాపము తెల్పుచూ, వారి ఆశయాలను ఫలింపజేయ డానికి పూనుకుంటామని ప్రతినిధులంతా ఏకైక కంఠంతోచేసిన ప్రతిజ్ఞతో సమావేశం ప్రారంభమైంది.

"బెంగాలు, అస్సాం రాష్ట్రాలలో ప్రజలు తిండిలేక, అంటుజాడ్యాలతో నానాబాధలు పడుతున్నారు. జపానుముష్కరులు అస్సాంలో ప్రవేశించి మన మాతృదేశాన్ని ఆక్ర మింప జూస్తున్నారు. ప్రభుత్వం తన సైన్య శక్తితోనే జపాను నెదుర్కోగలననే ధీమాతో నున్నది. దేశరక్షణకు, ఆహారసమస్యా పరిష్కారానికి, ప్రభుత్వం ప్రజల సహకా రాన్ని పొందటంలేదు. ఉపవాస సందర్భంలో తన ప్రాణాన్ని కోల్పోయే పరిస్థితిలో కూడ గాంధీజీని విడుదలచేయ నిరాకరించింది ప్రభుత్వం. కాని, నేడు జాతీయ అంత ర్జాతీయ ప్రజల ఒత్తిడికి లొంగి గాంధీజీని విడుదలచేసింది. మననాయకుడైన బాపూజీ మనమధ్యకు వచ్చాడు. ప్రజలకొక ఆశా జ్యోతి కల్పించింది. దేశాన్ని రక్షించేందుకూ, క్షామ కౌగిలినుండి ప్రజలను కాపాడేందుకూ, కాంగ్రెసు-లీగు ఐక్యతను నిర్మించేందుకూ, బాపూజీ యిచ్చే పిలుపుకొరకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.

"ఈ పరిస్థితులలో మన బాధ్యత ఏమిటి? ఆహారసమస్యా పరిష్కారానికి, ప్రజలను కరువునుండి కాపాడేందుకూ, భారతదేశ ప్రజలందరూ ముందుకురావాలి. సరోజినీ నాయుడు, విజయలక్ష్మి, బి. సి. రాయ్, మొదలైన కాంగ్రెసునాయకులు యిచ్చిన పిలుపు విద్యార్థులలో ప్రచారంచేయాలి. యు. పి. కాంగ్రెసునాయకులు కాంగ్రెసు లీగు ఐక్యతకుచూపిన మార్గాన్ని, దేశరక్షణకు బార్డొలాయ్, సయ్యద్‌మహమ్మద్, యిచ్చిన పిలుపు విద్యార్థులలో ప్రచారం చేయాలి. పై బాధ్యతలన్నీ నిర్వర్తించటానికి విభిన్నరాజకీయాభిప్రాయాలున్న విద్యార్థులందరం యిదివరకున్న అభిప్రాయభేదాలనువిడిచి పెట్టాలి. కాంగ్రెసు-లీగు ఐక్యతనుసాధించేందుకు దేశాన్ని ఫాసిస్టుప్రమాదాన్నుండి రక్షించడానికి మన ఏకైకనాయకుడైన గాంధీజీ వెనుకవున్నామన్ని చాటాలి" అని రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి తమ్మారెడ్డి సత్యనారాయణ వుపన్యసించాడు. ఇటీవల జరిగిన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ వర్కర్ల సమావేశంలో జరిగిన చర్చల సారాంశం ఇదే అని చెప్పారు. ఈ వుపన్యాసంలోనే క్రిందటి సంవత్సరం జరిగినపనిని సమీక్ష చేస్తూ పై కర్తవ్యాలన్ని విపులీకరించాడు.

తరువాత రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ సహాయకార్యదర్శి బి. వి. రావు, బెంగాలు పరిస్థితులను గురించిచెప్పి, బెంగాలుప్రజలను రక్షించుటలో ఆంధ్ర విద్యార్థుల కర్తవ్యాన్ని గురించి యిలా చెప్పాడు:

"బెంగాలు, అస్సాంలలో, తిండిలేక అంటుజాడ్యాలతో ప్రజలు బాధపడుతున్నారు. ప్రత్యేకంగా బెంగాలులో చిటగాంగు, రంగపూరుజిల్లాలలో తిరిగి కరువువచ్చింది. మొత్తం బెంగాలులో నిరుడు రైతులు, కూలీలు దిక్కులేని వారయ్యారని విన్నాం. అందులో 35 లక్షలమంది చనిపోయారు. మిగిలిన 65 లక్షల అనాథులకు కొత్తపంటవల్ల తాత్కాలికంగా తిండి దొరికింది. కాని, ఈరోజున తిరిగి ఆ 65 లక్షలమంది తిండిలేక, ఇల్లు వాకిలిలేక, నానా బాధలుపడుతున్నారు. వీరితో పాటు బెంగాలులో దాదాపు 2 కోట్లమంది అంటుజాడ్యాలతో బాధపడుతున్నారు. మిగులు ప్రదేశాల నుంచి ధాన్యాన్ని కొని ప్రజల కందజేయటంలో ప్రభుత్వం తగిన శ్రద్ధతీసికోలేదు. నిలవ వ్యాపారస్తులు ధాన్యాన్నికొని దాచివేయటం ప్రారంభించారు. బి. సి. రాయ్ నాయకత్వాన వివిధ రాజకీయపార్టీలు కలిసి బెంగాలు వైద్యసహాయ సమీకరణసంఘాన్ని ఏర్పరచి అంటుజాడ్యాలనుండి ప్రజలనురక్షించడానికి పూనుకున్నవి. మద్రాసు, యు. పి., పంజాబు, మొదలగు రాష్ట్రాలనుంచి డాక్టర్లు, మెడికల్ విద్యార్థులు బెంగాలువెళ్లి ప్రజాసేవ చేస్తున్నారు. మన రాష్ట్రవిద్యార్థులుకూడ డబ్బు బట్టలు, మందులు విద్యార్థులనుండి, ప్రజల నుండి పోగుచేసి బెంగాలుకు పంపాలి. దీనికి అన్ని రాజకీయాభిప్రాయాలుగల విద్యార్థులంతా, ఉపాధ్యాయుల, ప్రజలసహకారంతో ఐక్యకమిటీలను ఏర్పరచి అన్ని విధాల బెంగాలు ప్రజలకు సహాయం చేసేందుకు పూనుకోవాలి."

దేశపరిస్థితులు, భవిష్యత్ కర్తవ్యాన్ని గురించి, వివిధ జిల్లాల ప్రతినిధుల మధ్య, సమావేశంలోకూడా, దీర్ఘచర్చలు జరిగాయి.

నేడు దేశాన్ని ఎదుర్కొనుచున్న ఆహార సమస్య, జపాను ప్రమాదం, బెంగాలు క్షామ పరిస్థితి విద్యార్థులకు కిరోసిన్, కాగితంకొరత మున్నగు సమస్యల పరిష్కారానికై, అన్ని విద్యార్థిసంఘాలు తమ అభిప్రాయభేదాలను మరచి, ఐక్యతతో పనిచేయుట మన ప్రథమ కర్తవ్యమని ప్రతినిధులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

నేడు విద్యార్థులను ఎదుర్కొనుచున్న యితరసమస్యలపై అనేక తీర్మానాలు జరిగాయి. ముఖ్యంగా యస్. యస్. యల్. సి. పరీక్షాఫలితము లు హెచ్చించవలయు నని; కాలేజీలో మాతృభాషలోనే శిక్షణ యివ్వవలయుననీ; మద్రాసు హైస్కూళ్ళలో తెలుగు చెప్పగూడదనే విద్యాశాఖాధికారుల వుత్తరువును ఖండించుచూ; రాజకీయ కారణాల పై బహిష్కరింపబడిన విద్యార్థులను తిరిగి స్కూళ్ళలో చేర్చుకొనుటకు డి. పి. ఐ. పర్మిషన్ కావలెననెడి మద్రాసుప్రభుత్వపు ఉత్తరువును విరమిస్తూ; ఆంధ్ర జిల్లాలకు ప్రత్యేకంగా యస్. యస్. యల్. సి. బోర్డు స్థాపనము జరుగవలయుననీ; విద్యార్థులకవసరమైన కాగితము, కిరసనాయిలు, విద్యాలయాధికారులద్వారానే కంట్రోలు ధరకు సప్లయి చేయవలయుననీ, యింకా విద్యార్థి జీవితమునకు సంబంధించిన అనేక తీర్మానాలుచేసిరి.

ప్రతినిధులంతా మీటింగుపై తమ తమ అభిప్రాయాలను తెలుపుచూ, విద్యాలయాలు తెరువగానే, విద్యార్థులమధ్య ఐక్యత కుదుర్చడమొకటే తమయొక్క ప్రధాన రాజకీయ బాధ్యతని చెప్పారు. విద్యార్థిసంఘాలకు త్రై విద్యార్థులందరికీ ఐక్యం కావాలి. కాంగ్రెసు-లీగు ఐక్యత కావాలి అనే నినాదాలతో సమావేశం ముగిసింది.

కొమఱ్ఱాజు లక్ష్మణరావు వర్ధంతికి విజ్ఞప్తి

●

కీర్తిశేషులైన శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణ రావుగారు నవీనాంధ్రదేశములో జన్మించిన మహాపురుషులలో నొకరు. వీరి పవిత్రమైన జీవితము, వీరుఆంధ్రజాతికిని ఆంధ్రభాషకును చేసిన అఖండమైనసేవ, భావితరముల వారికి ఆదర్శప్రాయములుగనున్నవి. వీరు అకుంఠిత దేశాభిమానులు, స్వదేశీ దీక్షాపరులు. 1907వ సంవత్సరమున జరిగిన కృష్ణాజిల్లా రాజకీయ మహాసభలో "స్వరాజ్యము, స్వదేశి, జాతీయ విద్య, బహిష్కారము" - ఇవి చతుర్వేదము లని వీరు వ్రాసినవ్యాసము ఎన్నటికిని మరపు రానిది. వీరు గొప్ప సంఘసంస్కరణ పరాయణులు. వీరి సహాయమున విద్యావంతురాలై వీరి అక్కగారగు కీర్తిశేషురాలైన భండారు అచ్చమాంబగారు, 'అబలా సచ్చరిత్రరత్నమాల' యను సుప్రసిద్ధగ్రంథమును రచించినది. నవీనాంధ్రస్త్రీలు రచించినప్రథమ గ్రంథములలో నది యొకటి. ఆమెగారు నాగపురము నుంచి ఆంధ్రదేశమునకు వచ్చి బందరు మొదలగు పెక్కుచోట్ల స్త్రీ సమాజములను స్థాపించి వెళ్ళినది.

శ్రీ లక్ష్మణరావుగారు సంస్కృతాంధ్ర మహారాష్ట్రి ఆంగ్లేయ హిందీ గుజరాతి బంగాళీ తమిళ కన్నడ భాషలలో మంచి పండితులై, ఆ పాండిత్యమునంతను మాతృభాషాభివృద్ధికై వినియోగించిరి. మహారాష్ట్రి భాషలో నుత్కృష్టమగు వ్యాసరచనలు గావించి మహారాష్ట్రి పండితుల మన్ననలను పొందిరి. నాగరిక జాతులన్నియు జాతీయ జీవనమునకును, జాత్యభివృద్ధికిని తోడ్పడునట్టి సర్వతోముఖమైన నవీనవాఙ్మయములను విశేషముగ పెంపొందజేసుకొని యుండుటయు, మన ప్రక్కనున్న బంగాళీ మహారాష్ట్రసోదరులుగూడ యీ విషయములో తీవ్రముగా కృషి చేయుచుండుటయు చూచి, అటులనే 3 కోట్ల జనసంఖ్యకు మాతృభాషయగు ఆంధ్రభాషలోకూడా ప్రజల దైనందిన జీవనమునకును, భావికళ్యాణమునకును అవసరమునూ, ఉపయుక్తమునూ నగు నవీన వాఙ్మయమును సృష్టించవలెనని వారు మహదాశయము పెట్టుకొనిరి. మాతృదేశములో ప్రారంభమైన జాతీయోద్యమమునకు దోహదమిచ్చుటకును, ఆంధ్రప్రజలలో నూతన మానసిక వికాసమును, నూతన చైతన్యమును కలుగజేయుటకును, నవీనాంధ్ర వాఙ్మయమును కలుగజేయుటకు పూనుకొనిరి. ఇందుకొరకై దేశచరిత్రలు, రాజకీయ ఆర్థిక సాంఘిక శాస్త్రములు, చరిత్రాత్మక నవలలు, ప్రకృతి శాస్త్రములు, మహాపురుషుల జీవితములు, ముఖ్యమైన నవీన గ్రంథముల భాషాంతరీకరణములు, మొదలగు వాటిని రచించుటకు కొంతమంది మిత్రులను జేర్చుకొని "విజ్ఞాన చంద్రికా మండలి" యను సుప్రసిద్ధ గ్రంథ మండలిని 1906 వ సంవత్సరమున స్థాపించిరి. ఆ మండలి పక్షమున షుమారు 40 గ్రంథములు వెలువడి ప్రజలకెంతో విజ్ఞానమును కలుగజేసినవి. కవిత్వమునందు వారికి అభిరుచియున్నను మాతనవాఙ్మయమునంతను ప్రజలకొరకు ప్రజలకు తెలియుసులభమైన గద్యములోనే వ్రాయుటకు పూనుకొనిరి. వారి శైలికొక ప్రత్యేకమాధుర్యము కలదు. ఈ నవీన జ్ఞానమునంతను పల్లెలలోని ప్రజలలోకి వ్యాపించుటకు 1910 వ సంవత్సరము నుండియు "విజ్ఞాన చంద్రికా పరిషత్తు" అను పేర శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి అధ్యక్షతక్రింద నొక పరీక్షా సంఘమును స్థాపించి, ఆంధ్రదేశములోని పెక్కు కేంద్రములలో పరీక్షలు జరిపి, వాటిలో నుత్తీర్ణులైన వారికి పతకములు, బహుమతులు, సర్టిఫికెట్లు నిప్పించుచువచ్చిరి. ఆపతకములను బహుమతులను పొందిన వారిలో యువతీమణులుకూడ చాలమంది కలరు. కొలది సంవత్సరములలో ఆంగ్లేయ భాషలోని 'ఎన్‌సైక్లోపీడియా' వలెనే, సమస్త విషయములలోను ప్రజలకు విజ్ఞానమును కలుగజేయుటకై "ఆంధ్రవిజ్ఞానసర్వస్వము"స్థాపించి దానికివీరుప్రధానసంపాదకులై మూడు సంపుటములను ఆంధ్రప్రజలకోసం గిరి. వీరు రచించిన గ్రంథములలో శివాజీ చరిత్రము, హిందూమహాయుగము, మహమ్మదీయ మహాయుగము, లక్ష్మణరాయ వ్యాసావళి మొదలగునవి సుప్రసిద్ధములు. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వములో వీరు స్వయముగా రచించిన 'అక్షరతత్త్వము' అను మానము (Logic), అద్వైతము, అభిజ్ఞానశాకుంతలము, అలంకార శాస్త్రము, మున్నగు వ్యాసములు పేర్కొన తగినవి. ఏ విషయమును వారు తీసుకొన్నను హృదయాకర్షమైన శైలిలో చక్కని జ్ఞానమును యివ్వగలుగుట వారి యొక్క ప్రతిభను చాటుచున్నది. సమగ్రమైన ఆంధ్రచరిత్రను వ్రాయుటకుగాను అనేకమైన పురాతన శాసనములను వీరు పరిశోధించసాగిరి. మహారాష్ట్ర మహాయుగమును ప్రచురించుటకు వలయు సాధన సామగ్రిని తయారుజేసిరి. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము యొక్క "ఆంధ్ర" అనుపేరున నాల్గవసంపుటమును తయారు చేయుచుండిరి. తెనుగు వ్యాకరణమును, ఆంధ్రభాషాతత్త్వశాస్త్రమును వీరు కొంతవరకు వ్రాసిరి. సంఘసంస్కరణములోను, నవీనవిజ్ఞాన వ్యాపకములోను, ప్రాచీనపునాదులమీదను ఆదర్శములమీదను జాతిని పునర్నిర్మాణము చేయుటయే వారి ఆశయము. ప్రజలభాషలో జ్ఞానవ్యాపకము జరిగినగాని రాజకీయార్థిక సాంఘిక వికాసము కలుగనేరదని వారినిశ్చయము. ఇటుల మాతృభాషాసేవలో నిరంతరకృషి సలుపుట వలన వీరికి పూర్తిగ ఆరోగ్యముచెడి 1923వ సంవత్సరం జూలై 13వ తేదీన సుండె జబ్బువలన ఆకస్మికముగ ఆంధ్రదేశము యొక్క తీరని దురదృష్టమువలన వీరు తన 46వ యేట పరలోకమునకు [illegible]

(మిగతా [illegible] పేజీ)

ఆహారసమస్యా పరిష్కారానికి

కర్నూలుజిల్లా కాంగ్రెసు నాయకుల సహకారం

కర్నూలుజిల్లాలోవున్న ఆహార పరిస్థితులనుగూర్చి, ప్రభుత్వ ధాన్య సేకరణవిధానాన్ని గూర్చి చర్చించి, తగిన కార్యక్రమం నిర్ణయించుకోడానికి జిల్లా ఆహార మహాసభ యీ నెల 11వ తేదీన నంద్యాలలో సమావేశమయింది. సభజరుపడానికి ఒకనెలరోజులుముందునుండి జిల్లారైతుసంఘం, జిల్లాకమ్యూనిస్టుపార్టీ నాయకులనుకొని జిల్లాలోని ప్రముఖ కాంగ్రెసువాదులను, ఇతర ప్రముఖులను కలుసుకుని నేటి పరిస్థితులలో అన్నిపక్షాలు ఐక్యమై ఆహారసమస్యను పరిష్కరించాల్సిన ఆవశ్యకతను గురించి చర్చలు జరిపారు. 45 మంది ప్రముఖుల సంతకాలతో మహాసభనుగూర్చి ఒక కరపత్రాన్ని వేయించారు.

మహాసభకు 8 తాలూకాలనుండి 45 మంది హాజరయ్యారు. ప్రముఖకాంగ్రెసువాదులందరూ హాజరయ్యారు. మహాసభ శ్రీ కైప సుబ్రహ్మణ్యశర్మ (కాంగ్రెసు ప్రముఖులు) గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ శర్మగారు 1942 ఆగస్టు తర్వాత జిల్లాలోని కాంగ్రెసువాదులు యింతమంది హాజరవడం ఇదే మొదటి పర్యాయమన్నారు. "ఈనాడు దేశాన్నెదుర్కొన్న ఆహారసమస్యను పరిష్కరించడానికి అంటువ్యాధులు నిర్మూలించుటకు అన్నిపార్టీలతోను ఐక్యమై కాంగ్రెసువారలము పనిచేయాల్సివుంది. ఇట్టి ఐక్యతను నెలకొల్పుటకు రైతుసంఘంవారు, కమ్యూనిస్టుపార్టీ ఎడతెగనికృషి గావించుతున్నారు. గతసంవత్సరం కరువు క్యాంపులలో పనిచేసి, ఎంతయో తోడ్పడ్డారు. ప్రజాసేవకులెల్లరూ, విభేదాలకు తావియ్యకుండా, కలసి ప్రజలకొరకు పనిచేయాల్సి వుంద"ని చెప్పారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ కోనేరు రాజగోపాలరావుసభయొక్క ఉద్దేశ్యాలను, అన్ని పక్షాలవారు ఐక్యమై యీనాడు జిల్లాలో చేయవలసిన పనిని గూర్చి చెప్పారు. బెంగాలు, ఒరిస్సా, మలబారులోని క్షామ పరిస్థితులను వివరించారు. అన్ని పక్షాలవారు ఐక్యమై పనిచేస్తేనేగాని ఆహార సమస్యను పరిష్కరించలేమని హెచ్చరించారు.

ఆహారసమస్యా పరిష్కారానికి, దేశరక్షణకార్యక్రమానికి ప్రజలను తైజపరచుటకు ముందుకురావలసిందని ముఖ్యంగా కాంగ్రెసువారికి విజ్ఞప్తిచేశారు. జాతీయనాయకత్వాన్ని విడిపించుకోవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.

తర్వాత ఆంధ్రరాష్ట్రంలో "పీపుల్సురిలీఫ్ కమిటీ" ఏర్పడాలనే తీర్మానం ప్రముఖ కాంగ్రెసునాయకుడైన శ్రీ తామ్మంద్ర లక్ష్మి నరసయ్యగారు ప్రతిపాదించారు.

దేశంలోవున్న క్షామపరిస్థితులను వివరిస్తూ, వాటిని తొలగించుటకు ఐక్యప్రజా ఆహారకమిటీలు అన్నిరాష్ట్రాలలో ఏర్పడాలని ఈ తీర్మానం ఉద్బోధించింది. బెంగాలు, ఒరిస్సా, మలబార్ ప్రజలలోను, ఆంధ్రలోను, కరువుప్రాంతాలకు తగిన ఆర్థిక, వైద్య సహాయాన్ని అందచేయడానికి ఆంధ్రరాష్ట్రంలో గూడ "పీపుల్సురిలీఫ్ కమిటీ" అవసరంవుంది. ప్రజాసంస్థలు, దేశభక్తులు విభేదాలనువదలి ముందుకువచ్చి కృషి చేయాల్సిందిగాను, అవిధంగా కృషిగావించేవారికి యీ జిల్లా ఆహారకమిటీ సర్వదా తోడ్పడుతుందని తెలియజేశారు. దేశంలోని కరువుపరిస్థితులను అవకాశంగా తీసికొని మన మాతృభూమిపై జపాన్ దురాక్రమణకు పూనుకుంది. ఈదురాక్రమణను ప్రతిఘటించడానికి, ఆహారసమస్యను పరిష్కరించడానికి కేంద్రంలో జాతీయప్రభుత్వంకావాలనీ; అందుకొరకు కాంగ్రెసు నాయకత్వాన్ని వెంటనే విడుదలచేయాల్సిందని ప్రభుత్వాన్ని ఈతీర్మానం కోరింది. ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ధాన్యసేకరణ విధానంపై మరొకతీర్మానం జరిగింది. ఈమధ్యనేవిడుదలైవచ్చినకాంగ్రెసువాది వై. రామస్వామి రెడ్డిగారు దీనిని ప్రతిపాదిస్తూ, కాంగ్రెసు వాదులందరు ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ముందుకువచ్చి అన్నిపార్టీలను ఐక్యపర్చుటకు కృషిచేయాల్సిందిగా కోరారు. ప్రభుత్వ అవకతవకలను తొలగించి, ధాన్యసేకరణ విధానాన్ని విజయవంతం చేయడంలో ప్రజలను సమీకరించాలని చెప్పారు.

రాయలసీమలో శాశ్వత క్షామనివారణకు తుంగభద్ర, సంగమేశ్వరం ప్రాజెక్టులకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానం జరిగింది. ఆగస్టు సంఘటనలలో శిక్షింపబడి విడుదలైవచ్చిన జిల్లాకాంగ్రెసు కమిటీ సంయుక్తకార్యదర్శి శ్రీరామలింగారెడ్డిగారు దీనిని ప్రతిపాదించారు.

మరొక తీర్మానం జిల్లాలో పండిన వరిధాన్యానికి నిర్ణయించిన ధర ప్రజలకు చాల ఇబ్బంది కలిగించేదిగా వుందని ఖండించింది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో కొనే ధాన్యం ధరకన్న ఇక్కడ ధర రు. 3-6-0 ఎక్కువగా వుందని స్పష్టపరచింది. గ్రామాలలోని స్టోర్సులో 2¼ పడి యిస్తుంటే, యీ బియ్యం 1¾ పడిమాత్రమే యివ్వాల్సివస్తుంది; అందువల్ల యీధర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాల్సిందని తీర్మానం కోరింది. ఇతర జిల్లాలలోని ధాన్యం యిక్కడికివచ్చే గిట్టుంపు ధరనుమాత్రమే యిక్కడకొనే ధాన్యానికి నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సుదర్శనవర్మ గారు ప్రతిపాదించారు.

పత్తికొండ తాలూకా ఆహారకమిటీని జిల్లాఆహారకమిటీకి అనుబంధశాఖగా చేసుకోడాన్నిగూర్చి, క్షామనివారణనిధిని వసూలు చేయుటనుగూర్చి మరికొన్ని తీర్మానాలు చేయబడ్డాయి. ఈతీర్మానాలు జిల్లా కాంగ్రెసు కమిటీ సహాయకార్యదర్శి అయిన మహమ్మద్ షమ్‌షేగ్‌బేగ్ ప్రతిపాదించారు.

యీ దిగువవారిని జిల్లా ఆహార కమిటీగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు : శ్రీ చంద్రా వెంకటరెడ్డిగారు యం. యల్. ఏ. (కాంగ్రెసు) కర్నూలు.

ఉపాధ్యక్షుడు : జనాబ్ దాదాఖాన్‌షిరానీ నంద్యాల మాజీ మున్సిపల్ ఛైర్‌మన్.

కార్యదర్శి : సి. పుల్లారెడ్డి, అధ్యక్షుడు, జిల్లా రైతుసంఘం.

సంయుక్త కార్యదర్శులు :

వై. రామస్వామిరెడ్డిగారు,

కె. చెంచురెడ్డి బి. ఏ. బి. యస్. గారు

మరి 18 మంది సభ్యులు కార్యనిర్వాహకవర్గంలోకి తీసుకోబడ్డారు. ఇందులో ప్రముఖ కాంగ్రెసువాదులు, ముస్లింలు, యితర ప్రముఖులు ఉన్నారు.

★

మద్రాసు ప్రభుత్వపు ధాన్యసేకరణ విధానం

కర్నూలుజిల్లా రైతుసంఘ అధ్యక్షులు కామ్రేడ్ సి. పుల్లారెడ్డి ఇలా రాస్తున్నారు :

మద్రాసు రెవిన్యూబోర్డు (సివిల్‌సప్లయిశాఖ) ఏప్రియల్ 18వ తేదీన నిర్బంధ ధాన్యసేకరణ విధానాన్ని ఆచరణలో పెట్టుటకు కొన్ని నిర్ణయాలుచేసి, వాటిని అమలు పర్చుటకు ఆయా జిల్లాకలెక్టర్లకు పంపింది. ఈ విధానం మెట్టపైర్లు పండించే జిల్లాలైన బళ్లారి, అనంతపురము, కర్నూలు, కడప జిల్లాలకు, మరికొన్ని తమిళ జిల్లాలకు వర్తించుతుంది. పండిన ధాన్యాన్ని దొంగమార్కెట్లలోకి పోకుండా అరికట్టి, కంట్రోలుధరలకు ప్రజలకందుబాటులో ఉంచినప్పుడే ప్రజలను కరువుబాధనుండి కాపాడగల్గుతాము.

ప్రభుత్వపు ప్లాను

పది యకరాలుగాని, అంతకుమించిన భూమిలోగాని, జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు వీటిలో దేనినైనా పండించు రైతు యకరమునకు ఒక ఇంపీరియల్ మణుగు (24 పళ్లు) ధాన్యమును తప్పనిసరిగా ప్రభుత్వానికివ్వాలి.

అయితే కవులుదార్లు, జాయింటుపట్టాదార్ల విషయమేమిటనవచ్చు. 10 యకరాలుగాని, అంతకుమించిన ఏరియాలోగాని కవులుదారు ఈధాన్యములను పండించునప్పుడుప్రభుత్వము తాను కవులుదారువద్దనుంచే వసూలుచేస్తుంది. దీనివల్ల, కవులును డబ్బురూపంలో చెల్లించువారికి చిక్కులేదు. ధాన్య రూపములో యిచ్చువారు తాము ప్రభుత్వమున కెంత ధాన్యమును ఇచ్చారో, దానికి దబ్బును మిగతా ధాన్యమును [illegible] జమకట్టుకోవాలని ప్రభుత్వపు ఆర్డరులో స్పష్టముచేయబడ్డది. [illegible] జాయింటు పట్టాదార్లకూడా 10 యకరాలు, అంతకుమించిన భూమిలో పై ధాన్యములను పండించిన యెడల, మొత్తము పట్టాఏరియాలో తమభూమి ఎంతో దానికిమాత్రమే ప్రభుత్వానికి ధాన్యమును ఇవ్వాలి.

పైవిధంగా ప్రభుత్వము తప్పనిసరిగా వసూలుచేయు మొత్తములుపోను అమ్ముటకు యింకా ధాన్యము మిగులవచ్చును. ఈధాన్యమును ప్రభుత్వం నియమించిన యేజంట్లకు మాత్రమే అమ్మాలి. ప్రభుత్వం నియమించిన టోకు వర్తకులు, చిల్లరవర్తకులు తప్ప మరెవ్వరు పై నాల్గురకాల ధాన్యములను కొనగూడదు; అమ్మగూడదు. కాని కౌళ్ళకుగాను భూస్వాములకు ధాన్యరూపేణ చెల్లించు మొత్తములు, కేవలం ఆగ్రామంలో తినుబడికి అమ్మబడే మొత్తాలు, కూలీలకిచ్చు జీతనాతములు, చాకలి, మంగలి మొదలగువాళ్ళ మామూళ్ళు పై షరతులనుండి మినహాయించబడినవి.

ప్రభుత్వము ప్రతితాలూకాకు, తాలూకా పెద్దదైనయెడల ప్రతి ఫిర్కాకు ఒకరుచొప్పున వర్తకులనుగాని, కో-ఆపరేటివ్ సొసైటీలనుగాని, తన ఏజంట్లుగా నియమిస్తుంది. ఈ విధంగా నియమించబడ్డ ఏజంటు తన ఏరియాలో ప్రభుత్వమునకు నిర్బంధంగావచ్చు ధాన్యమును, యింకా మిగులుగా అమ్మకాని [illegible] ప్రభుత్వం జనవరిలో నిర్ణయించిన ధరలకు కొంటాడు. ఈ ధాన్యములను ఏ ప్రదేశములో ఎక్కువగా అవసరముంటాయో అట్టి ప్రదేశములోని కొట్లలో నిల్వచేయాలి. ఏగ్రామము నుండి ఎంతెంత వసూలుచేసి, ఎక్కడ నిల్వచేసినది, మొత్తంవిలువ, ప్రతిరోజూ తహసీలుదారుకుగాని, డిప్యూటీ తహసీలుదారుకుగాని తెలియజేయాలి.

ఇప్పటికే ధాన్యమును అమ్మివేసుకొని ఈ సంవత్సరం యివ్వలేని రైతులనుండి వచ్చే సంవత్సరం ఎకరానికి రెండుమణుగుల చొప్పున వసూలుచేయాలనిప్రభుత్వపు ఆర్డరు.

ప్రతిగ్రామమునకుగాని, లేక కొన్నిగ్రామాలకు కలిపిగాని, ఒక చిల్లర వర్తకుని నియమించుతారు. ఈ చిల్లరవర్తకుడే తాలూకా ధరల నిర్ణయకమిటీ నిర్ణయించిన ధరలకు, యీ ధాన్యమును, అవసరాన్నిబట్టి అమ్మాలి.

ఈ విధముగా తాలూకాలలోను, ఫిర్కాలలోను, నిల్వచేయబడ్డ పై ధాన్యములను ప్రభుత్వము నియమించిన వర్తకుడు (Selected dealer) ఏ ధరకు అఫిర్కా, గ్రామ [illegible] లేక తాలూకాలోని చిల్లర వర్తకులకు [illegible] అమ్మాలో, జిల్లా కలెక్టరు నిర్ణయిస్తాడు [illegible] చిల్లరవర్తకులు [illegible] పైన [illegible] తన [illegible] నిల్వచేయాలి [illegible] లాభము [illegible] కలుపుకొని గ్రామాలలో అమ్మాలి [illegible] నిల్వ [illegible] ఇతరజిల్లాలకొరకు [illegible] లకు గాని, రేషనింగు పెట్టిన ప్రదేశాలకు గాని, పంపవలసి వచ్చినప్పుడు ప్రభుత్వము నియమించిన వర్తకుడు కలెక్టరు నిర్ణయించిన ధరకు టోకువర్తకునకు అమ్ముతాడు. టోకు వర్తకుడుదీనిపైన సంచి ఖరీదు, తన లాభము, మొదలగు ఖర్చులు వేసుకొని చిల్లర వర్తకునకు అమ్ముతాడు. చిల్లర వర్తకుడుదీనికితన లాభము, రవాణా మొదలగు ఖర్చులుకలుపుకొని ప్రజలకు అమ్మాలి. ఎట్టి పరిస్థితిలోను ప్రభుత్వం నియమించిన వర్తకునకు, చిల్లర వర్తకునకు మధ్య ఒకరుకన్న ఎక్కువమంది వర్తకులుండుటకు వీలులేదు. ఇదీ ప్లాను సారాంశం.

లోపాలు

ఈ సంవత్సరము ధాన్యమును అమ్ముకున్న రైతులు వచ్చే సంవత్సరము యకరమునకు 2 మణుగుల ధాన్యము ఇవ్వాలనుట అన్యాయము. ఈసంవత్సరము అమ్ముకున్న కారణాన వచ్చే సంవత్సరము అదనంగా ఇతరులకన్న యకరమునకు మణుగు ధాన్యము ఎక్కడనుండి తెచ్చి యివ్వగల్గుతాడు? రైతులు దీనిని మార్పించుటకు రైతులు, రైతుసంఘాలు ఆందోళనచేయాలి. ఆ స్కీమును [illegible] ప్రదముచేయుటకు ప్రజలు, ప్రజా ఆహార కమిటీలు సహకారము పొందాలనే ప్రసక్తే ఎత్తలేదు ప్రభుత్వము. ప్రతి గ్రామములోను గ్రామావసరాలకు సరిపడ నిల్వచేయాలి. [illegible] అదనముగా ఉన్న ధాన్యము [illegible] ఫిర్కాలలోగాని, తాలూకాలలోగాని [illegible] నిల్వచేయాలి. [illegible] ఇటువంటి లోపాలున్నప్పటికీ [illegible] స్కీమును [illegible] ప్రదముచేయుటకు కృషిచేయాలి. [illegible]

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE